నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 22-1-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:128 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

ధీయుతమగు యోచనతో
శ్రేయమ్ముల నందజేయు సేవారతులై
బోయింగు విమానమ్మును
పాయక విజ్ఞాను లిడిరి భరతావనికిన్ !!

(22-1-1970 బోయింగ్ 747 ప్రజలకు అందుబాటులోకి వచ్చిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

చురక

అగ్రరాజ్య శ్వేతసౌధ
అధ్యక్షుడు ఇక ట్రంపు
పరిపాలన బాగా చేసి
ప్రజలకైతే చాలు ఇంపు
అహింసా శాంతి నేత
అవునో కాదో ముందు తేలు
విపణి కొరకు యుద్ధకాంక్ష
విడిచిపెడితే అంతే చాలు

-వేల్పుల నారాయణ
9440433475

అనుకున్నట్లే వలసవాదులపై ఉక్కుపాదం..

-తొలి రోజే భారతీయులకు ట్రంప్ షాక్
-జన్మత: పౌరసత్వం రద్దుపై తొలి సంతకం
-ప్రపంచ ఆరోగ్య సంస్థకు గుడ్ బై
-కాలుష్య కంట్రోల్ ఒప్పందానికి పాతర
-క్యాపిటల్ హిల్ ఖైదీలకు క్షమా భిక్ష
-మెక్సికో సరిహద్దులు మూసివేత
-వర్క్ ఫ్రం హోం కు చెల్లు చీటి
-తొలి రోజే 78 ఆర్డర్లపై ట్రంప్ దస్త్రం

వాషింగ్టన్ డిసి, జనవరి 21: అమెరికాలో కొత్త రాజకీయ శకం మొదలైంది. రెండోసారి ప్రెసిడెంట్‌గా ట్రంప్ వచ్చేశారు. అప్పుడు.. ఇప్పుడూ.. ట్రంప్ స్లోగన్ ఏమీ మారలేదు. ఇప్పుడు కూడా మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అంటున్నాడు. ఈసారి మామూలుగా ఉండదనే సంకేతాలిచ్చేశారు తన తొలి ప్రసంగంలోనే . అమెరికా ఫస్ట్ అనే నినాదంతో వచ్చిన ట్రంప్.. తన కార్యక్రమం మొదలుపెట్టబోతోంది ట్రంప్ సర్కార్. మన దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకుబోతున్నామన్న ట్రంప్.. అమెరికన్ల బలం, గర్వం, శ్రేయస్సు, గౌరవంతో.. సరికొత్త శకాన్ని ప్రారంభించబోతున్నామనే సందేశం ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను తన హయాంలో నెరవేరుస్తామని మరోసారి డొనాల్డ్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ , రష్యా



పాలనా అంశాల్లో అమెరికాకే తొలి ప్రాధాన్యం ఇవ్వబోతున్నట్లు తేల్చేశారు.

అక్రమ వలసలపై ఉక్కుపాదం

అమెరికాను సేఫ్‌గా మార్చేస్తానంటున్నాడు ట్రంప్. వలసలపై దూకుడుగా నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. సరిహద్దుల నుంచి అక్రమంగా ప్రవేశించడాన్ని ఆపేస్తామని.. ఇకపై మన సంపదను మనమే అనుభవిస్తామని ట్రంప్ గట్టిగా చెబుతున్నారు. అక్రమంగా వలస వచ్చిన వేలాది మందిని బలవంతంగా సాగనంపేందుకు అమెరికా చరిత్రలోనే.. భారీ యుద్ధాన్ని ఆపుతానంటూ కూడా పేర్కొన్నారు ట్రంప్..

తొలి వేటు భారతీయుల పైనే..

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆయన ఏకంగా 78 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. మన దేశంలో ప్రధానికి ఇలాంటి ఆదేశాలు స్వయంగా జారీ చేసే అధికారం ఉండదు. అమెరికా అధ్యక్షుడికి ఉంటుంది. ఇది ఇలా ఉంటే అమెరికాలోని భారతీయులకు భారీ షాక్ ఇచ్చారు.

ట్రంప్ ప్రమాణ స్వీకారం తరువాత జన్మత: పౌరసత్వం రద్దుపై సంతకం చేశారు. అమెరికాకు వలస వెళ్లిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగానే అమెరికా పౌరసత్వం వస్తుంది. చాలా మంది అమెరికాలో ఉంటూ పెళ్లి చేసుకుంటున్నారు. కొంతమంది గర్భిణీలుగా ఉంటూ.. డెలివరీ అమెరికాలో చేయించుకుంటున్నారు. కొంతమంది టూరిస్ట్ వీసాపై వచ్చి అమెరికాలో డెలివరీ చేయించుకుంటున్నారు. ఇలా ఏదో ఒక విధంగా అమెరికాలో తమ పిల్లలకు పర్మనెంట్ పౌరసత్వం వచ్చేలా చేసుకుంటున్నారు. ఇది గమనించిన ట్రంప్.. దీని వల్ల అమెరికాకి అక్రమంగా వలసలు పెరుగుతున్నాయని అంటున్నారు. ట్రంప్ జారీ చేసింది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ కావడం వల్ల ఈ ఆదేశం వెంటనే అమల్లోకి వచ్చేసింది.

భారతీయులకు ఎదురుదెబ్బే..

"అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మత: పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. తల్లిదండ్రుల్లో ఒకరికైనా యూఎస్ సిటిజన్ షిప్, శాశ్వత నివాసి, యూఎస్ మిలిటరీ సభ్యత్వం ఇలా ఏదోక గుర్తింపు ఉండాలని ట్రంప్ నిబంధన విధించారు. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం అమెరికాలోని భారతీయులకు ఇబ్బందికర విషయమనే చెప్పొచ్చు. 2024 గణాంకాల ప్రకారం అమెరికాలో 54లక్షల మంది భారతీయ సంతతికి చెందిన వారు ఉన్నారు. యూఎస్ జనాభాలో 1.47శాతం మంది వారే ఉండటం గమనార్హం.

అమెరికాలో విద్య, వైద్యం, ఐటీ రంగాల్లో రాణిస్తున్న భారతీయులు ఉన్నారు. ఉద్యోగాలు, విద్యావకాశాలు, వ్యాపారాలకోసం వెళ్లినవారు ఉన్నారు. ప్రస్తుతం ట్రంప్ అధ్యక్ష పీఠాన్ని అధిరోహించడంతో హెచ్1బీ, ఎఫ్1 వీసాలు, గ్రీన్ కార్డులపై భారతీయుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ప్రధాని నరేంద్ర మోదీతో డొనాల్డ్ ట్రంప్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. అయితే, ఈసారి భారతదేశం పట్ల ట్రంప్ వ్యవహారశైలి ఎలాఉంటుంది.. నరేంద్ర మోదీతో ఆయన సంబంధాలు గతంలోలానే కొనసాగుతాయా.. అనే అంశాలనుబట్టి భారత్ పై డొనాల్డ్ ట్రంప్ ప్రభావం ఏమేరకు ఉంటుందనేది రాబోయే కాలంలో తెలుస్తుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థకు గుడ్ బై..

ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగింది. ఇక అమెరికా ఈ సంస్థలోలో భాగం కాదు. దానికి విరాళాలు ఇవ్వదు.

పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా తప్పుకుంది. ఇక అమెరికాలో కాలుష్యంపై కంట్రోల్ ఉండకపోవచ్చు.

క్యాపిటల్ హిల్‌పై దాడి చేసిన 1500 మంది ఖైదీలకు క్షమాభిక్ష. ఒకప్పుడు ట్రంప్ ఆదేశాలతోనే వారు దాడి చేశారని టాక్.

బైడెన్ తీసుకున్న నిర్ణయాలను రద్దు చేసిన ట్రంప్. ఫెడరల్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ రద్దు. 24 గంటలూ ఫెడరల్ ఉద్యోగులు ఆఫీసుల్లో ఉండేలా ఆర్డర్.

అమెరికా దక్షిణ భాగంలో నేషనల్ ఎమర్జెన్సీ విధిస్తూ ఆర్డర్. ఇక మెక్సికో సరిహద్దుల్లో చొరబాట్లపై భారీ చర్యలు.

మెక్సికో, అమెరికా సరిహద్దులలో భారీగా సైన్యం మోహరింపు.. సరైన పత్రాలు లేకుంటే నో ఎంట్రీ

ఛత్తీస్‌గఢ్- ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్.. 16 మంది మావోలు మృతి

రాయ్‌పూర్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఛత్తీస్‌గఢ్-ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబాద్ జిల్లాలో భద్రతా బలగాలు- మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 16 మంది మావోలు మృతి చెందారు. ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి ఈ ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మావోయిస్టు నేత చలపతిపై రూ.కోటి రివార్డు ఉంది. సోమవారం నుంచి మావోలు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో వెయ్యి మంది భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కొనసాగుతున్నట్టు సమాచారం

రేపటి నుంచే జెఈఈ మెయిన్స్ ఎగ్జామ్స్..

-నిబంధనలు విడుదల చేసిన ఎన్టీఏ

హైదరాబాద్, జనవరి 21:జేఈఈ మెయిన్స్ - 2025 సెషన్ - 1 పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు ఎన్టీఏ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఐఐటీలతో పాటు పలు ప్రతిష్ఠాత్మక ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశం కోసం జేఈఈ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ నెల 22, 23, 24, 28, 29, 30 తేదీల్లో మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష రాసే విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

అభ్యర్థులకు సూచనలు..

ఎగ్జామ్ హాల్లోకి విద్యార్థులు కచ్చితంగా అడ్మిట్ కార్డును తీసుకెళ్లాలి. లేకపోతే పరీక్ష హాల్లోకి అనుమతించరు. ఫొటోతో కూడిన గుర్తింపు కార్డును చూపించాలి. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వీటిలో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకుని వెళ్లాలి.

ఆన్ లైన్ లో దరఖాస్తు చేసినప్పుడు అప్ లోడ్ చేసినటువంటి పాన్ పోర్టు సైజు ఫోటోను తీసుకెళ్లాలి. దివ్యాంగులైన విద్యార్థులు తమ వెంట మెడికల్ సర్టిఫికేట్లు వుంచుకోవాలి. నగలు, మెటాలిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. బ్యాగ్, పర్సు, ప్రింటెడ్ మెటీరియల్, మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్, జామెట్రీ బాక్స్ వంటి నిషేధిత వస్తువులను తీసుకెళ్లకూడదు.

దావోస్‌లో పెట్టుబడుల వేట ప్రారంభించిన రేవంత్ బృందం

-గ్రాండ్ ఇండియా పెవిలియన్ ప్రారంభోత్సవంలో తెలంగాణ టీమ్
-కీలక ప్రసంగం చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
-తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమిగా మార్చడమే లక్ష్యం
-నేడు అమెజాన్, యుని లివర్,
-స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ ప్రతినిధులతో రేవంత్ భేటి

దావోస్, జనవరి 21: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు బృందం రెండో రోజూ దావోస్‌లో పర్యటిస్తోంది. మంగళవారం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొని, కేంద్ర మంత్రులతో కలిసి గ్రాండ్ ఇండియా పెవిలియన్‌ను ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రసంగం చేశారు. రాష్ట్రం అనేక రంగాల్లో దూసుకెళ్తున్నదని చెప్పారు.

బయోటెక్నాలజీ, ఆగ్రో ప్రాసెసింగ్ రంగాల్లో తెలంగాణ సాధించిన ప్రగతిని అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలకు వివరించి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేశారు. అదేవిధంగా తెలంగాణ తలసరి ఆదాయం దేశంలోనే అత్యధికమని మంత్రి శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భారత ప్రభుత్వం లక్ష్యమైన 5 ట్రిలియన్ డాలర్ ఎకానమిలో తెలంగాణకు అధిక భాగస్వామ్యాన్ని కల్పించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు.

రేవంత్ బృందం నేటి షెడ్యూల్..

దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ రెండో రోజున వివిధ సదస్సులు, సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పాలుపంచుకుంటుంది. ఈనేపథ్యంలో దావోస్ లో రెండో రోజున పలు కంపెనీల సీఈవోలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారులు సమావేశమవనున్నారు. అమెజాన్, యుని లివర్, స్కై రూట్ ఏరో స్పేస్, సిఫీ టెక్నాలజీస్ కంపెనీల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరుపుతారు.

అనంతరం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సారధ్యంలో వివిధ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. ప్రధానంగా ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ చర్చలు జరుపనుంది. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు చేసుకోనుంది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్రానికి ఈసారి భారీ పెట్టుబడులు వస్తాయనే అంచనాలున్నాయి.

నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది

-ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

రాయ్‌పూర్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందని అమిత్ షా తెలిపారు. ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో 16 మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత చలపతి మృతి చెందారు. చలపతి తలపై కోటి రూపాయల రివార్డు ఉంది. చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా వాసి. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్సా, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

జ్యూరిచ్ ఎయిర్‌పోర్టులో ఇద్దరు సిఎంల భేటీ

-తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించాం : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్); :వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు వెళ్లిన ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు ఎయిర్‌పోర్టులో భేటీ అయ్యారు. మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి బృందం జ్యూరిచ్ ఎయి ర్ పోర్టుకు చేరుకోగా అదే ఎయిర్ పోర్టుకు చంద్రబాబునాయుడు టీం చేరుకుంది. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల సిఎంలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మంత్రులు శ్రీధర్ బా బు, లోకేశ్, రాంమ్మోహన్ నాయుడు, శ్రీధర్ ఒకే చోట కలిసి దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందానికి జ్యురిచ్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రవాస తెలంగాణ వాసులు ఘన స్వాగతం పలికారు .సిఎం వెంట రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామి కవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్ ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే భారీ పెట్టుబడుల లక్ష్యంతో పలు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరుపనుంది. జ్యురిచ్ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి ప్రతినిధి బృందం దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుకు రైలులో వెళ్లింది. ఈ సదస్సు ఈ నెల 24 వరకు కొనసాగనుంది. ప్రపంచంలోని శక్తివంతమైన నేతలు, వివిధ రంగాల ప్రముఖులు సుమారు 2,500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమాచారం.

తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించాం : రేవంత్‌రెడ్డి

జ్యూరిచ్ విమానాశ్రయం వెయిటింగ్ లాంజ్‌లో జరిగిన అనుకోని సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు గురించి ఎపి సిఎం చంద్రబాబుతో చర్చించడానికి వీలు కల్పించిందని సిఎం రేవం త్‌రెడ్డిలో పేర్కొన్నారు. ఈ మేరకు ఇరువురు ముఖ్యమంత్రులు జురిచ్ విమానాశ్రయం వెయిటింగ్ లాంజ్‌లో మాట్లాడుతున్న ఫొటోను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈనెల 23 వరకు సిఎం రేవంత్ రెడ్డి దావోస్‌లో పర్యటించనున్నారు. దేశ, విదేశాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం చర్చించనుంది.

తెలంగాణ రాష్ట్రానికి "బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్" అవార్డు

-అభినందించిన తెలంగాణ పశు వైద్యాధికారుల సంఘం

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ పశుసంవర్ధక శాఖకు కేంద్ర ప్రభుత్వ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకానికి దేశంలో తెలంగాణ రాష్ట్రం అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను తెలంగాణ రాష్ట్రానికి "బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్" అవార్డు రావడానికి కృషిచేసిన డాక్టర్ మల్లీశ్వరి, అడిషనల్ డైరెక్టర్ ను, మరియు వారి సిబ్బంది అయిన డాక్టర్ పాశం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నిశ్చలను తెలంగాణ పశు వైద్యాధికారుల సంఘం అభినందించింది. ఈ సందర్భంగా తెలంగాణ పశు వైద్యాధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బెస్ట్ పెర్ఫార్మింగ్ స్టేట్ అవార్డు రావడానికి కృషి చేసిన వారందరికీ అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా వెటర్నరీ డాక్టర్లు, అధికారులు కష్టపడి పనిచేసి మరికొన్ని నేషనల్ అవార్డ్స్ గెలుచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నాగయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ట్రెజరర్ శ్రీధర్ వర్మ, రంగారెడ్డి జిల్లా టీజిఓ అధ్యక్షుడు డాక్టర్ రామారావు, ఖమ్మం జిల్లా టీజీవ నాయకులు డాక్టర్ సంజయ్ మరియు ఇతర డాక్టర్లు అధికారులు పాల్గొన్నారు

ప్రజాభవన్ నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 5736 దరఖాస్తులు

- ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి.

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణంలో ఉన్న భవన సెంట్రింగ్ కుప్పకూలి కార్మికుడు మృతి..

వేడిపల్లి, జనవరి 21 : సెంట్రింగ్ కుప్పకూలి కార్మికుడు మృతిచెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తోటి కార్మికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో బండి గార్డెన్ 20వ డివిజన్ లో నిర్మాణంలో ఉన్న షెటర్స్ లో సెంట్రింగ్ తీస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి వరంగల్ కి చెందిన రాజు (47) మృతిచెందాడు.

మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. రామంతపూర్ లో నివాసం ఉంటూ తోటి సెంట్రింగ్ కార్మికులతో పీర్జాదిగూడలో పనికి వచ్చాడు. ఈ రోజు సెంట్రింగ్ ఇప్పుతుండగా సెంట్రింగ్ కుప్పకూలి రాజుపై పడింది. తోటి కార్మికులు స్థానిక హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

తైవాన్‌ను వణికించిన భూకంపం.. 27 మందికి గాయాలు

న్యూఢిల్లీ, జనవరి 21: దక్షిణ తైవాన్‌ను భారీ భూకంపం వణికించింది. మంగళవారం తెల్లవారుజామున 12:17 గంటల సమయంలో ఒక్కసారిగా భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.4గా నమోదైంది. చియూయ్ కౌంటీ హాల్ కు ఆగ్నేయంగా 38 కిలోమీటర్ల దూరంలో భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రీకృతమై ఉందని తైవాన్ సెంట్రల్ వెదర్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది.

ఈ భూకంపం ధాటికి చియూయ్, తైవాన్ నగరాల చుట్టూ స్వల్పస్థాయిలో నష్టం వాటిల్లినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ ఘటనలో 27 మందికి స్వల్ప గాయాలైనట్లు పేర్కొంది. వారందరినీ ఆసుపత్రులకు తరలించినట్లు తైవాన్ అగ్నిమాపక విభాగం తెలిపింది. మరణాలకు సంబంధించిన ఇప్పటి వరకూ ఎలాంటి నివేదికలూ లేవు.

టెంపరి ట్రంప్ జీవితం విచిత్రం, వివాదాస్పదం, విలక్షణం !

రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త, మీడియా పర్సనాలిటీ, రచయిత అయిన డొనాల్డ్ జాన్ ట్రంప్ జీవితం ఆద్యంతం జయాపజయాల సమ్మిళితం. పడిన ప్రతి సారి నూతనోత్తేజంతో ఆకాశమంత ఎత్తు ఎగిరే విచిత్ర, వివాదాస్పద తత్వం ట్రంప్‌ది. 70వ ఏట 2017-21 మధ్య అమెరికా 45వ అధ్యక్షుడిగా సేవలు అందించిన డొనాల్డ్ ట్రంప్, నేడు తన 78 ఏండ్ల వయస్సులో రెండవ సారి అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అత్యంత వయస్సు కలిగిన యూఎస్ అధ్యక్షుడిగా రికార్డు నెలకొల్పుతూ తన ప్రజాదరణతో పాటు ప్రత్యేకతను చాటుకున్నారు.

బాల్యం, విద్యాభ్యాసం:

ఫ్రెడ్రిక్ క్రిస్ట్ (ఫ్రెడ్) ట్రంప్-మెరీ అన్నేమాక్‌లియార్డ్ ట్రంప్ దంపతులకు 14 జూన్ 1946న న్యూయార్క్ క్వీన్స్‌లో మధ్య తరగతి కుటుంబంలో ఐదుగురి సంతానంలో 4వ సంతానంగా (మెరిసాన్నే, ఫ్రెథ జూనియర్, ఎలిజబెత్, రాబర్ట్) జన్మించారు. తండ్రి 'ఫ్రెడ్ ట్రంప్' రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పేరు గడించారు. బాల్యంలో డొనాల్డ్ ప్రవర్తన విచిత్రంగా, సమస్యాత్మకంగా ఉండేది. అతి గడుసుతనం, హద్దులు మీరిన చురుకుదనంతో కీవ్-ఫారెన్ట్/నందేహం స్కూల్-మ్యాన్‌హట్టన్ పాఠశాల్లో ఇతరులతో ఇమడడం కష్టంగా ఉండేది. డొనాల్డ్ ట్రంప్ ప్రవర్తనకు విసిగిపోయిన తండ్రి ఫ్రెడ్ ట్రంప్ మరో మార్గం దొరక్క డొనాల్డ్ ట్రంప్ క్రమశిక్షణారాహిత్యాన్ని గాడిలో పెట్టడానికి న్యూయార్క్ మిలటరీ అకాడమీలో చేర్పించారు.

మిలటరీ అకాడమీలో క్రమశిక్షణను మెరుగుపరుచుకొని విద్యార్థి నాయకుడిగా, క్రీడాకారుడిగా పేరు తెచ్చుకున్నాడు. తన మోకాలి ఎముకల సమస్యతో వియత్నాం యుద్ధంలో పాల్గొనడానికి అర్హత కోల్పోయారు. పాఠశాల విద్య తర్వాత పోర్డమ్ యూనివర్సిటీ, పెన్సిల్‌వేనియా యూనివర్సిటీల్లో చదివి 1968లోఎకనమిక్స్ బాచిలర్స్ డిగ్రీ పొందారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారిగా "ట్రంప్ సంస్థల సామ్రాజ్యం":

డిగ్రీ అనంతరం తండ్రి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చేరి మెలకువలు నేర్చుకొని, మాన్‌హట్టన్ ప్రాంతంలో తనదైన శైలిలో ఆకాశహర్మ్యాలు నిర్మించి మంచి రియల్ ఎస్టేట్ డెవలప్పర్‌గా పేరు గడించారు. అనతి కాలంలోనే న్యూయార్క్ సిటీలో సర్వాంగ సుందరంగా గ్రాండ్ హయత్ హోటల్, ట్రంప్ టవర్స్, ట్రంప్ వరల్డ్ టవర్, ట్రంప్ ఇంటర్నేషనల్ లాంటి అనేక ఆకాశహర్మ్యాలను విజయవంతంగా నిర్మించి తనదైన ముద్ర వేశారు. "శ్వేత జాతి అమెరికన్లకు మాత్రమే" పరిమితం అంటూ సంపన్నులకు విలాసవంతమైన గృహాలను నిర్మించి వివాదస్పదంగా మారారు. 2003-15 మధ్య ట్రంప్ నిర్వహించిన "ది అప్రెంటిస్", "ది సెలబ్రిటీ అప్రెంటిస్" అనే రెండు టివీ రియాలిటీ షోల ద్వారా తన కంపెనీలో ఉద్యోగాల ఎంపిక కార్యక్రమం విజయవంతంగా నడిపి అందరు అమెరికన్ల ఆదరణను పొందారు.

గృహ సముదాయాలు, ఆకాశహర్మ్యాలు, హోటల్స్, క్యాసినోలు, గోల్ఫ్ కోర్సులు, అందాల పోటీలు(మిస్ యూఎస్ఏ, మిస్ టీన్ యూఎస్ఏ), పలు బ్రాండెడ్ ఉత్పత్తుల రంగాలతో తన "ట్రంప్ ఆర్గనైజేషన్స్" బ్రాండ్ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ, అత్యంత సంపన్నుడిగా ఖ్యాతి గడిస్తూ విలాసవంచమైన జీవితాన్ని గడిపారు, నేడు గడుపుతున్నారు.

వివాదాలు, విలక్షణతలు తన ప్రత్యేకతలు:

తన సోదరుడు జూనియర్ ఫ్రెడ్ తాగుబోతుగా మారి అకాల మరణం చెందడంతో చలించిన డొనాల్డ్ ట్రంప్ తన జీవితాంతం ఆల్కహాల్, పొగ తాగనని ప్రతినబూనారు. డొనాల్డ్ ట్రంప్ సహ-రచయితగా "ది ఆర్ట్ ఆఫ్ ది డీల్", "థింక్ లైక్ ఏ చాంపియన్", "ది ఆర్ట్ ఆఫ్ ది కమింగ్ బ్యాక్" లాంటి పుస్తకాలు రచించారు.

తన వ్యాపార జీవితంలో పలు మార్లు తన కంపెనీలు దివాళా తీయడం, అధిక నష్టాలపాలు కావడం, ఆర్థికంగా చితికిపోవడం, బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరించడం, పన్నుల ఎగవేత, నిధుల దుర్వినియోగం లాంటి పలు కష్టనష్టాలను దాటుకుంటూ పడిన చోటే లేచి నిలబడి తన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిలదొక్కుకున్నారు.

2015లో తన వ్యక్తిగత అకడమిక్ వివరాలను బహిర్గతం చేయవద్దంటూ తాను చదివిన పాఠశాలలు, కాలేజీ బోర్డులను హెచ్చరించడం కూడా ట్రంప్‌కే చెల్లింది. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001-09 మధ్య డెమెక్రాటిక్ పార్టీలో, 2011-12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పనిచేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత దోరణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు.

ముగ్గురు భార్యలతో (ఇవానా జెలినికోవా(1977-90), మర్లా మాపిల్స్(1990-99), మెలానియా నాస్(2005 నుంచి నేటి వరకు) సంసారం చేసిన ట్రంప్‌కు ఐదుగురు (డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్, టఫెనీ, మరియానె బారాన్) సంతానం ఉన్నారు.

20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ 2.0 అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలని 78 ఏండ్ల టెంపర్ ట్రంప్‌కు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పీఎల్ఐ పథకం..మూడో విడతలో రూ.3,156 కోట్ల పెట్టుబడి హామీతో 24 కంపెనీల ఎంపిక

న్యూఢిల్లీ, జనవరి 21:ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహకాల పథకం (ప్రొడక్షన్ లింక్‌డ్ స్కీమ్) మూడో విడతలో మొత్తం 24 లబ్ధిదారు సంస్థలు రూ.3,516 కోట్ల పెట్టుబడి పెడతామని ముందుకు రావడంతో, ఈ పథకం దేశవ్యాప్తంగా ఎయిర్‌కండిషనర్లు, ఎల్ఈడీ (లైట్ ఎమిటింగ్ డయోడ్) లైట్లకు అవసరమైన విడిభాగాల ఉత్పాదన పెద్దఎత్తున పుంజుకోవడానికి తోడ్పడనుంది. పీఎల్ఐ పథకంలో ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ మూడో దఫాలో మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులను సమీక్షించిన తరువాత ప్రభుత్వం 18 కొత్త కంపెనీలను తాత్కాలికంగా ఎంపిక చేసింది. ఈ కంపెనీల్లో 10 కంపెనీలు ఎయిర్ కండీషనర్ల విడిభాగాల తయారీలోనూ, 8 కంపెనీలు ఎల్ఈడీ లైట్ల తయారీలోనూ నిమగ్నం అవుతాయి. ఈ కంపెనీలన్నీ రూ.2,299 కోట్ల పెట్టుబడిని పెట్టడానికి వాగ్దానం చేశాయి.

దీనికి అదనంగా, ఇప్పటికే పీఎల్ఐ లబ్ధిదారులుగా ఉన్న కంపెనీలను అధిక పెట్టుబడి కేటగిరీల స్థాయికి పెంచే దృష్టితో తాత్కాలికంగా ఎంపిక చేశారు. ఈ కంపెనీలు మరో రూ.1,217 కోట్ల పెట్టుబడిని తీసుకురానున్నాయి.

ప్రస్తుత దరఖాస్తుదారు కంపెనీలు రెండిటితో సహా 13 దరఖాస్తుదారు కంపెనీలను సిఫారసుల కోసం నిపుణుల సంఘానికి (సీఓఈ) నివేదించారు. దరఖాస్తుదారుల వివరాలను 'అనుబంధం'లో పొందుపరిచారు.

దరఖాస్తుదారు కంపెనీల్లో ఒక కంపెనీ ఈ పథకం నుంచి వైదొలగాలని నిర్ణయించుకొని, తన దరఖాస్తును వెనక్కి తీసుకుంది. మొత్తంమీద, వైట్ గూడ్స్ కోసం ఉద్దేశించిన పీఎల్ఐ పథకంలో భాగంగా 84 కంపెనీలు రూ.10,478 కోట్ల పెట్టుబడిని తీసుకురానున్నాయి. తత్ఫలితంగా రూ.1,72,663 కోట్ల విలువైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయి.

ఈ చర్య... ఈ రంగంలో తయారీ సామర్థ్యాలతోపాటు ఆర్థిక వృద్ధికి ఊతాన్నిస్తుందన్న ఆశ ఉంది. ఏసీల కోసం కంపెనీలు కంప్రెషర్లను, రాగి గొట్టాలను (ఐడీయూ లేదా ఓడీయూ కోసం అవసరమయ్యే) ప్లెయిన్, లేదా గ్రూవ్‌డ్ కంట్రోల్ అసెంబ్లీలను, హీట్ ఎక్స్‌చేంజర్లను, బీఎల్‌డీసీ మోటర్లు సహా ఇతర భాగాలను తయారు చేయబోతున్నాయి. ఇదే విధంగా, ఎల్ఈడీ లైట్ల కోసం ఎల్ఈడీ చిప్ ప్యాకేజింగ్, ఎల్ఈడీ డ్రైవర్స్, ఎల్ఈడీ ఇంజిన్లు, ఎల్ఈడీ లైట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, ఇంకా కెపాసిటర్ల కోసం వినియోగించే మెటలైజ్డ్ ఫిల్ముల వంటి వాటిని మన దేశంలోనే తయారు చేయనున్నారు.

వైట్ గూడ్స్ (ఏసీలు, ఎల్ఈడీ లైట్లు) తయారీ కోసం రూ.6,238 కోట్ల ఖర్చుతో ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై) 2021-22 నుంచి 2028-29 వరకు అమలు చేసేలా పీఎల్ఐ స్కీముకు కేంద్ర మంత్రిమండలి 2021 ఏప్రిల్ 7న ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని డీపీఐఐటీ (డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్) 2021 ఏప్రిల్ 16న నోటిఫై చేసింది.

వైట్ గూడ్స్ ఉత్పత్తిని లక్షించిన పీఎల్ఐ పథకాన్ని, దేశంలో ఎయిర్ కండీషనర్లు, ఎల్ఈడీ లైట్ల తయారీ పరిశ్రమను దృష్టిలో పెట్టుకొని ఒక పక్కా విడిభాగాల ఉత్పాదన ప్రధాన విస్తారిత అనుబంధ వ్యవస్థ (ఎకోసిస్టమ్)ను ఏర్పరచాలనే ఉద్దేశంతోనూ, ప్రపంచంలో సరఫరా శ్రేణుల (గ్లోబల్ సప్లయ్ చైన్స్)లో భారతదేశాన్ని ఒక అంతర్భాగంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతోనూ రూపొందించారు. ఈ పథకం ఆధార సంవత్సరం (బేస్ ఇయర్) తరువాత నుంచి అయిదు సంవత్సరాల కాలంపాటు, అలాగే మొదలుపెట్టినప్పటి నుంచి ఒక సంవత్సరం పాటు అమ్మకాలలో పెరుగుదల ప్రాతిపదికన తగ్గిస్తూ పోయే తరహాలో 6 శాతం మొదలు 4 శాతం వరకూ ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. దేశీయ విలువ జోడింపు ఇప్పుడున్న 15-20 శాతం నుంచి పెరిగి, 75-80 శాతానికి చేరుకోగలదన్న అంచనా ఉంది.

అప్పులపాలై యువకుడు ఆత్మహత్య

అమరావతి, జనవరి 21:ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడి అప్పులపాలై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏపీలో చోటు చేసుకుంది. నరసరావుపేటలో కూరగాయల వ్యాపారం చేసుకునే కనుపోలు ఉదయ్‌కిరణ్(32) అనే యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు.

బెట్టింగ్‌లో రూ.10లక్షలు పోగొట్టుకోవడంతో అప్పుల బారిన పడ్డాడు. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

కిరాణా షాపుకు వెళ్లిన మహిళ అదృశ్యం

శంషాబాద్ రూరల్, జనవరి 21 : కిరాణాషాపుకు వెళ్లిన మహిళ అదృశ్యమైన(చినీఎజీని ఎతిబబతినిణ) సంఘటన సోమవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన తెలగమల్ల అఖిల(36) ఇంటివద్దనే ఉంటుంది. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో నుంచి కిరాణాషాపుకు వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త యాదగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గతంలో సైతం ఐదుసార్లు ఇలాగే చెప్పకుండా ఇంట్లో నుంచి భయటికి వెళ్లిన ఆమె పలుమార్లు తల్లిదండ్రులతో తనవద్దకు వస్తే పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకొని ఇంట్లోకి రానిచ్చిన్నట్లు తెలిపారు. ఆదివారం వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

అనకాపల్లి జిల్లాలో 23వేల కిలోల గోమాంసం పట్టివేత

అమరావతి, జనవరి 21:ఏపీలో 23వేల కిలోల గోమాంసం పట్టుబడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

అనకావల్లి జిల్లా నక్కవల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద గోమాంసం పట్టుబడింది. కోల్ కతా నుంచి చెన్నై వెళుతున్న కంటైనర్ ను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గోమాంసం పట్టుబడింది.

గోమాంసాన్ని అక్రమంగా తరలిస్తున్న కంటైనర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కంటైనర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా ఇదే ప్రాంతంలో గోమాంసాన్ని తరలిస్తున్న కంటైనర్ ను పోలీసులు పట్టుకోవడం గమనార్హం.

ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు..

కర్నూల్, జనవరి 21: కర్నూలు జిల్లా కర్నూల్ మండలం బి.తండ్రపాడులోని క్రెడో స్కూల్ లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శాంతకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. క్రెడో స్కూల్‌లో రోడ్డు భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ బి డ్రైవర్లు అటెండర్లు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. పిల్లల బస్సు భద్రత, డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు, పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి, భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు ఎస్ నాగరాజ నాయక్, ఎం వి.సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ? జనవరి 16నుండి ఫిబ్రవరి 15వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు. వాహనదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు ఎన్.నాగరాజ నాయక్, ఎం.వి.సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు వి.బాబు కిషోర్, ఎన్.గణేష్ బాబు, ట్రాన్స్ పోర్ట్ హెడ్ కానిస్టేబుళ్లు చలపతి, వి.విజయ భాస్కర్, హౌమ్ గార్డులు. డైరెక్టర్ ఎన్.బి.కార్తీక్ కుమార్, స్కూల్ ఇంచార్జ్. కె. ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ - లక్ష్మీమిత్తల్‌ను కోరిన చంద్రబాబు

దావోస్, జనవరి 21: భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు పెట్టుబడులకు ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్ ను ఎపి మంత్రి లోకేశ్ ఆహ్వానించారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని తెలిపారు. ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

దావోస్‌లో ప్రముఖ పారిశ్రావికవేత్త, ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు , మంత్రులు నారా లోకేశ్ , టీజీ భరత్ నేడు భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ,ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వ మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని లోకేశ్ వివరించారు.

భావనపాడు-మూలపేట ప్రాంతం తయారీ, ఆర్‌అండ్‌డీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అనమానమైన అవకాశాలు కలిగి ఉందని చెప్పారు. హెచ్‌పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 ఉచి సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.

2 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్‌కు నిరంతరాయంగా పునరుత్పాదక విద్యుత్: లక్ష్మీమిత్తల్

అనంతరం లక్ష్మీమిత్తల్ మాట్లాడుతూ ఆర్సెలార్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్ ఏర్పాటు ప్రక్రియను ఏపీలో ప్రారంభించామని గుర్తుచేశారు.

అనకాపల్లి సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారత్‌లో గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం ఉన్నట్లు వివరించారు.

ఈ ప్రాజెక్టు అనకాపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్‌కు నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేస్తుందన్నారు. దీనివల్ల ఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

నెట్‌వర్కింగ్ డిన్నర్‌కు హాజరైన ఏపీ ప్రతినిధుల బృందం

దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాల్ లాబీలో నెట్ వర్కింగ్ డిన్నర్ జరిగింది. దీనికి ఏపీ ప్రతినిధుల బృందం హాజరైంది. సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ పాల్గొన్నారు. వివిధ దేశాలకు చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై నెట్‌వర్కింగ్ డిన్నర్‌లో పారిశ్రామిక వేత్తలతో మంత్రులు, అధికారులు చర్చించారు. ఏర్పాటుకు పెట్టుబడులకు లోకేశ్ ఆహ్వానించారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని తెలిపారు. ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, విశాఖపట్నంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వ మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని లోకేశ్ వివరించారు. భావనపాడు-మూలపేట ప్రాంతం తయారీ, ఆర్‌అండ్‌డీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అసమానమైన అవకాశాలు కలిగి ఉందని చెప్పారు. హెచ్‌పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 ఉచి సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు.

వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ బెల్జియన్ విదేశాంగ వ్యవహారాలు మరియు విదేశీ వాణిజ్య మంత్రితో ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 21:భారత వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి శ్రీ పీయూష్ గోయల్, ఈ రోజు బ్రస్సెల్స్‌లో ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడం పై చర్చించేందుకు బెల్జియన్ విదేశాంగ, యూరోపియన్ వ్యవహారాలు మరియు విదేశీ వాణిజ్య మంత్రి బెర్నార్డ్ క్విన్టిన్‌తో సమావేశమయ్యారు. ప్రజాస్వామ్యం, న్యాయ పాలన మరియు స్వతంత్ర న్యాయవ్యవస్థ యొక్క భాగస్వామ్య విలువలపై నిర్మించబడిన భారత దేశం మరియు బెల్జియం మధ్య దీర్ఘకాల సంబంధాన్ని ఈ సమావేశం బలోపేతం చేసింది. ఇరువురు నేతలు ఆర్థిక సహకారాన్ని విస్తరించుకునే మార్గాలపై చర్చించారు మరియు ఈ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కొత్త మార్గాలను అన్వేషించారు. 2023-2024లో భారత దేశం-బెల్జియం వాణిజ్యం జూవి 15.07 బిలియన్లకు పైగా అంచనా వేయబడింది, అయితే బెల్జియం నుండి భారతదేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు జూవి 3.94 బిలియన్లకు పైగా అంచనా వేయబడింది.

చర్చల సందర్భంగా, ఇరువురు నాయకులు విదేశీ వాణిజ్యంపై బెల్జియం యొక్క ముఖ్యమైన ఆధారపడటం మరియు భారతదేశం యొక్క డైనమిక్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ పరస్పర అవకాశాలను పెంచుకోవడానికి కీలకమైన కారకాలుగా అంగీకరించారు. తమ భాగస్వామ్యానికి మూలస్తంభంగా వాణిజ్య సంభావ్యతను గుర్తించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడం మరియు ఆర్థిక దౌత్యాన్ని మరింత లోతుగా చేయడం యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కిచెప్పారు.

నాయకులు -భారతదేశ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల పురోగతిని కూడా చర్చించారు మరియు చర్చలను క్రమబద్ధీకరించడానికి మరియు ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడానికి వాణిజ్య సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

పునరుత్పాదక ఇంధనం, లైఫ్ సైన్సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ టెక్నాలజీలు మరియు ఆహార ఉత్పత్తులు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలు సహకారం యొక్క కీలక రంగాలుగా హైలైట్ చేయబడ్డాయి. బెల్జియం తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి వ్యూహాత్మక భాగస్వామిగా భారతదేశంతో నిమగ్నమవ్వడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించింది. రెగ్యులేటరీ అడ్డంకులు, ప్రత్యేకించి ఫార్మాస్యూటికల్స్ మరియు అగ్రి-ఉత్పత్తుల ఆమోద ప్రక్రియలలో కూడా చర్చించబడ్డాయి, నిరంతర చర్చల ద్వారా ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ఇరువర్గాలు అంగీకరించాయి.

వాణిజ్య సమస్యల పరిష్కారానికి బలమైన యంత్రాంగాలను ఏర్పాటు చేయాలనే నిబద్ధతతో సమావేశం ముగిసింది. పటిష్టమైన మరియు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య బ, ా గ ా న్వ వ హ్య ాన్ని పెంపొందించుకోవడానికి ఇద్దరు నాయకులు తమ అంకితభావాన్ని ధృవీకరించారు

ఈ అత్యున్నత స్థాయి నిశ్చితార్థం భారతదేశం-బెల్జియం వాణిజ్య సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన దశను సూచిస్తుంది, ఆర్థిక వృద్ధి మరియు స్థిరమైన అభివృద్ధి కోసం వారి భాగస్వామ్య దృష్టిని బలోపేతం చేస్తుంది.

వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి యూరోపియన్ వ్యాపార నాయకులు, డైమండ్ పరిశ్రమ ప్రతినిధులు మరియు సముద్ర సేవలు, సౌరశక్తి, క్లీన్ టెక్నాలజీ, వ్యర్థాల శుద్ధి మరియు గ్రీన్ హైడ్రోజన్ రంగాలలో పెట్టుబడిదారులతో కూడా సంభాషించారు.

కాంట్రాక్టర్‌పై చేయి చేసుకున్న ఎంపి ఈటల

హై

బేటీ బచావో బేటీ పఢావో పథకం 10వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సిద్ధం

న్యూఢిల్లీ, జనవరి 21: ఈ సంవత్సరం, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బేటీ బచావో బేటీ పఢావో (ఃఃఖ) పథకం యొక్క 10వ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధంగా ఉంది, ఇది భారతదేశంలోని బాలికల రక్షణ, విద్య మరియు సాధికారత కోసం ఒక దశాబ్దం అవిశ్రాంత ప్రయత్నాలను సూచిస్తుంది. ఈ మైలురాయి భారతదేశం యొక్క విక్షిత్ భారత్ 2047 యొక్క విజన్‌తో మరియు మహిళల అభివృద్ధి నుండి మహిళల నేతృత్వంలోని అభివృద్ధికి ప్రపంచ మార్పు, భారతదేశం యొక్క ఉ20 ప్రెసిడెన్సీ సమయంలో ప్రాధాన్యతని చ్చింది మరియు ఇప్పుడు బ్రెజిల్ యొక్క ఉ20 ప్రెసిడెన్సీ ద్వారా స్వీకరించబడింది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం రేపు (జనవరి 22, 2025) న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరగనుంది. దీనికి కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ వ్యవహారాల మంత్రి శ్రీ జె.పి. నడ్డాతో పాటు కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి. అన్నపూర్ణా దేవి మరియు రాష్ట్ర మంత్రి శ్రీమతి. సావిత్రి ఠాకూర్.

ఈ కార్యక్రమంలో సాయుధ బలగాలు, పారా మిలటరీ బలగాలు మరియు ఢిల్లీ పోలీసులకు చెందిన మహిళా అధికారులు పాల్గొనను న్నారు. ఇంకా, విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖల నుండి డిప్యూటీ సెక్రటరీ మరియు అంతకంటే ఎక్కువ స్థాయి మహిళా అధికారులు పాల్గొంటారు. అదనంగా, బాలిక విద్యార్థులు (మై భారత్ వాలంటీర్లు), అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు/వర్కర్లు మరియు రాష్ట్ర మరియు జిల్లా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డారు.

ఈ కార్యక్రమానికి UNICEF, UN ఉమెన్, UNDP, UNFPA, వరల్డ్ బ్యాంక్ మరియు ది జర్మన్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ (ఉ ఎజి) వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా హాజరవుతారు.

10వ వార్షికోత్సవ వేడుకలు జనవరి 22, 2025 నుండి మార్చి 8, 2025 వరకు కొనసాగుతాయి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ముగుస్తుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభ కార్యక్రమంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు ఉత్తమ అభ్యాసాల సంకలనాన్ని ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య మరియు మిషన్ శక్తి పోర్టల్‌ల ప్రారంభోత్సవాన్ని కూడా ప్రదర్శిస్తారు.

జనవరి 22, జనవరి 26, మరియు మార్చి 8 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలతో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. కార్యకలాపాలు ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మాన వేడుకలు మరియు సంకల్ప్: హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ కింద ప్రచారాలు, విభిన్న వాటాదారులను నిమగ్నం చేస్తాయి. , పాఠశాల విద్యార్థినులు, మహిళా సాధకులు మరియు కమ్యూనిటీ సమూహాలతో సహా.

వేడుక మొత్తం, ప్రింట్, డిజిటల్ మరియు సోషల్ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా ప్రచారాలు పథకం సందేశాన్ని విస్తృతం చేస్తాయి. స్థిరమైన పద్ధతులకు అనుగుణంగా, ప్లాంటేషన్ డ్రైవ్ కూడా నిర్వహించబడుతుంది.

భారతదేశంలో లింగ అసమతుల్యత మరియు క్షీణిస్తున్న బాలల లింగ నిష్పత్తి యొక్క క్లిష్టమైన సమస్యకు ప్రతిస్పందనగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 22 జనవరి 2015న హర్యానాలోని పానిపట్‌లో బేటీ బచావో బేటీ పఢావోను ప్రారంభించారు. బేటీ బచావో బేటీ పఢావో ఉద్భవించింది లింగ అసమతుల్యత మరియు క్షీణి స్తున్న పిల్లల లింగ నిష్పత్తుల యొక్క భయంకరమైన పోకడలకు ప్రతిస్పం దన, ఒక నుండి రూపాం తరం చెందుతుంది జాతీయ ఉద్యమంలో విధాన చొరవ.

బేటీ బచావో బేటీ పఢావో పథకం లింగ వివక్షను పరిష్కరించడానికి మరియు బాలికలకు విలువ ఇవ్వడం మరియు ఆమె హక్కులు మరియు అవకాశాలను నిర్ధారించే దిశగా సాంస్కృతిక మార్పును పెంపొందించడానికి ప్రభుత్వ సంస్థలు, పౌర సమాజం, మీడియా మరియు ప్రజలను సమీకరించింది. 2014-15లో జాతీయ లింగ నిష్పత్తి 2014-15లో 918 నుండి 2023-24లో 930కి పెరగడం, 2014-15లో సెకండరీ స్థాయిలో బాలికల స్థూల నమోదు నిష్పత్తి 75.51% నుండి 78కి పెరగడం కీలక విజయాలు. 2023-24లో %, నుండి సంస్థాగత డెలివరీలలో పెరుగుదల 61% నుండి 97.3%, మరియు మొదటి త్రైమాసికంలో ప్రసవానంతర సంరక్షణ నమోదులలో 61% నుండి 80.5% వరకు గణనీయమైన మెరుగుదల.

సంవత్సరాలుగా, బిబిబిపి మహిళా సాధికారతను ప్రదర్శించే యశస్విని బైక్ ఎక్స్‌పెడిషన్ వంటి ప్రభావవంతమైన కార్యక్రమాలను చేపట్టింది; కన్యా శిక్ష ప్రవేశ ఉత్సవ్, ఇది 100,000 మంది బడి బయట ఉన్న బాలికలను తిరిగి చేర్చుకుంది; మరియు డోరీ టివి షో సహకారంతో, ఆడపిల్లలను విడిచిపెట్టడం గురించి అవగాహన పెంచడం. ఇతర ముఖ్యమైన సంఘటనలలో నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ స్కిల్లింగ్: బెటియాన్ బనే కుశాల్, వర్క్‌ఫోర్స్ భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పడం.

కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్

-ప్రస్తుత ఎస్పీ బిందుమాధవ్ కాకినాడకు బదిలీ

అమరావతి, జనవరి 21: రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌లకు ప్రభుత్వం స్థానచలనం కల్పించింది. ఈ మేరకు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్ నియామకమయ్యారు. ప్రస్తుతం జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న బిందు మాధవ్ కాకినాడకు బదిలీ అయ్యారు. కర్నూలు జిల్లా ఎస్పీగా నియమితులైన విక్రాంత్ పాటిల్ 2012 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆయన వివిధ పదవుల్లో పనిచేశారు.

గతంలో ఆయన చిత్తూరు జిల్లా ఎస్పీగా పనిచేశారు. విజయనగరంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్)గా పనిచేశారు. విజయవాడ సిటీలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా పనిచేశారు. కాకినాడ జిల్లా ఎస్పీగా పనిచేశారు. కర్నూలు జిల్లాకు బదిలీ కావడం గమనార్హం.

ఏపీఎస్పీ కమాండెంట్ గా ఆయన సతీమణి..

ఇక .. కర్నూలు జిల్లా ఎస్పీగా నియమితులైన విక్రాంత్ పాటిల్ సతీమణి దీపిక కర్నూలు జిల్లా ఏపీఎస్పీ కమాండెంట్ గా నియమితులు కావడం విశేషం. విక్రాంత్ సొంత రాష్ట్రం తమిళనాడు కావడం విశేషం.

విశాఖ ఉక్కుకు చంద్రబాబు రక్ష.. కొలికపూడి శ్రీనివాస్

అమరావతి, జనవరి 21: నాడు నష్టాల్లో ఉన్నప్పుడు గానీ? నేడు సంక్షోభంలో ఉన్న స్టీల్ ప్లాంట్ ని గట్టెక్కించింది మాత్రం చంద్రబాబు ఒక్కరేనని తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాస్ పేర్కొన్నారు. తన కేసుల కోసం రాష్ట్రం మొత్తాన్ని జగన్ తాకట్టు పెడితే, ఉత్తరాంధ్ర, రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబు ఢిల్లీ వెళ్లి పెద్దలను ఒప్పిస్తున్నారని గుర్తు చేశారు. తిరువూరు నియోజకవర్గంలో త్వరలోనే ఇండస్ట్రియల్ పార్క్ రాబోతుందన్న ఆయన, మండలానికి ఒక క్లస్టర్ను ఏర్పాటు చేస్తే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

తిరువూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కృషితోనే ఉక్కు ఆర్థిక భరోసా లభించిందన్నారు. ఉత్తరాంధ్ర కే కాకుండా మొత్తం ఏపీకే మణిహారంగా విశాఖ ఉక్కు కర్మాగారం ఉందని, నాడు ఎంతో మంది విరోచిత పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న సంస్థను పునరుజ్జీవించడానికి ఎన్డీఏ ప్రయత్నిస్తుందని, దానికి అనుకూలంగా ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం శుభ పరిణామమన్నారు. కేసుల నుండి విముక్తి కల్పించండి, కావాలంటే ఏపీ రాష్ట్రాన్ని తాకట్టు పెడతానని సీఎం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లే వారిని, దానికి భిన్నంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం నేడు చంద్రబాబు వెళ్లి వస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి వచ్చిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం మంచి శుభవార్తను చెబుతూనే ఉందని, తాజాగా ఆర్థిక సంక్షోభంలో ఉన్న స్టీల్ ప్లాంట్ కు భారీ ఎత్తున ఆర్థిక ప్యాకేజీ ఇవ్వడం ఇందుకు నిదర్శనమన్నారు.

తిరువూరులో ఇండస్ట్రియల్ పార్క్..

తిరువూరు నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వ భూముల ఎక్కడ ఉన్నాయనే దానిపై సర్వే జరుగుతుందని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాస్ తెలిపారు. దీనిపై ఎంపీ కేసీనేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రభుత్వ భూములు వివరాలు సేకరించి అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో తిరువూరులో కూడా ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఒక లెదర్ పార్క్ ఏర్పాటు చేయడానికి ఎంపీ తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తిరువూరు ప్రాంతంలో కూడా చిన్న పరిశ్రమలు కూడా ఎంతోమంది చేత ఏర్పాటు చేయించి వ్యాపారం పంచే దిశగా కార్యాచరణ రూపొందించినట్లు కొలికిపూడి శ్రీనివాస్ వివరించారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

-కమిషనర్ చాంబర్ లో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
-భూపాల్‌రెడ్డితో సహా పలువురి అరెస్టు
-కాంగ్రెస్ నాయకులు చెబితే అరెస్టు చేస్తారా... : బీఆర్ఎస్ ప్రశ్న

నల్లగొండ, జనవరి 21: నల్లగొండ మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మునిసిపల్ సిబ్బంది తొలగించడాన్ని ప్రశ్నించేందుకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నేతృత్వంలో పలువురు బీ ఆర్ఎస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కమిషనర్ లేకపోవడంతో భూపాల్ రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు బైఠాయించారు. బైఠాయించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ తదితరులు ఉన్నారు.

భూపాల్‌రెడ్డితో సహా పలువురి అరెస్టు

మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న పోలీసులు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. కమిషనర్ వచ్చేంతవరకూ తాము కదిలేదీ లేదని భూపాల్ రెడ్డి తెగేసి చెప్పారు. దీంతో బైఠాయించిన కార్యకర్తలను బలవంతంగా బయటికి లాక్కెళ్లారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆదేశాలతో తమను ఎలా అరెస్టు చేస్తారంటూ కంచర్ల భూపాల్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులతో జరిగిన పెనుగులాటలో కంచర్ల భూపాల్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు బలవంతంగా ఆయనను అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆయన అరెస్టును అడ్డుకునేందుకు యత్నించిన బీ ఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని వారికి తొత్తుల్లలా వ్యవహరించవద్దని భూపాల్ రెడ్డి నినాదాలు చేశారు.

విద్యార్థి ఆత్మహత్య

నిజామాబాద్,జనవరి 21: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి నగర్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. నగరంలోని నాలుగో టౌన్ పరిధిలోని మహాలక్ష్మి నగర్ లో గల వాసవి పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సాక్షిత్ రెడ్డి (14) తమ ఇంటిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపడుతున్నారు. బాలుడి తల్లిదండ్రులను అడిగి పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు.

ప్రైవేటీకరణ దిశగా ఆర్టీసీ అడుగులు.. అడ్డుకుంటామన్న మాజీ మంత్రి అజయ్ కుమార్

ఖమ్మం, జనవరి 21: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రవాణా సంస్థ అయిన ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మంగళవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. అలాగే ఆర్టీసీ డిపోలను ప్రైవేటీకరించడం, ఆ సంస్థలకు పిడుగుపాటు లాంటి అంశం అన్నారు. అలాగే ఈ నిర్ణయం ఆర్టీసీ సంస్థ ఉద్యోగులకు గొడ్డలిపెట్టు లాంటిదని చెప్పారు.

కలిసి వచ్చే వారితో ఐక్య పోరాటాలు

ఆర్టీసీ ప్రైవేటీకరణ వైపు అడుగులు ఇప్పుడే అడ్డుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అన్నారు. ఆర్టీసీ మొత్తాన్ని ప్రైవేటీకరణ చేస్తారని, దీనిపై ప్రభుత్వం రహస్య ఎజెండాతో ముందుకు వెళ్తోందని చెప్పారు. ఆర్టీసీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ఐక్య పోరాటాలు అవసరమన్నారు. ఆర్టీసీ పరిరక్షించుకునేందుకు తాము ఉద్యమిస్తామని, కలిసి వచ్చే సంఘా లతో ఐక్యపోరాటాలు చేస్తామని చెప్పారు.

శిఖరేశ్వరం వద్ద భక్తుల నిరసన..

కర్నూలుజనవరి 21: శ్రీశైలం.. శిఖరేశ్వరం వద్ద మంగళవారం భక్తులు నిరసనకు దిగారు. నల్లమల్ల అడవుల్లోని ఇష్టకామేశ్వరి ఆలయాన్ని సందర్శించకుండా వాహనాలు నిలిపివేయడంపై భక్తులు మండిపడ్డారు. రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు.

ఫిట్‌నెస్ లేని జీపులను పోలీసులు నిలిపివేస్తూ ఆంక్షలు విధించారు.

దీంతో టికెట్లు తీసుకున్న తర్వాత భక్తులను ఇష్టకామేశ్వరి ఆలయానికి అనుమతించకుండా ఆంక్షలు విధించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ నిరసన చేపట్టారు. భక్తులు శిఖరేశ్వరం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో శ్రీశైలం - దోర్నాల వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, కార్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఏడాది కాలంగా సమస్యల సుడిగుండంలో హైదరాబాద్ - కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ అయిన హైదరాబాద్ ఏడాదికాలంగా సమస్యల సుడిగుండంలో చిక్కుకుందన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్. సీఎంగా కేసీఆర్ సారధ్యంలో హైదరాబాద్ సంతోషానికి చిరునామాగా ఉంటే.. నేడు రేవంత్ సర్కార్ పాలనా వైఫల్యంతో నవాలక్ష కష్టాలకు కేరాఫ్ గా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ లోని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో ఇవాళ హైదరాబాద్ లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటిఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ ప్రజలు ఏడాది కాలంగా నిత్యం ఎదుర్కుంటున్న సమస్యలపై వారితో చర్చించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కుంటున్న పారిశుద్ధ్య ఇబ్బందులను, తాగునీటితోపాటు ఇతర సమస్యలను ఎమ్మెల్యేలు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎండాకాలం రాకముందే అనేక ఏరియాల్లో వాటర్ ట్యాంకర్లు దర్శనమిస్తున్న సంగతిని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. వేళాపాళా లేని కరెంటు కోతలతో వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. దీంతో పాటు బీఆర్ఎస్ పాలనలో సేఫ్ సిటీకి బ్రాండ్ గా ఉన్న హైదరాబాద్, క్రైమ్ సిటీగా మారడం, మళ్లీ పెరుగుతున్న భూకబ్జాలతో పాటు గాలికొదిలేసిన లా అండ్ ఆర్డర్ తో నగర ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న అభద్రతాభావంపై కేటీఆర్ తో ఎమ్మెల్యేలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సమస్యల పరిష్కారం, నగర ప్రజలకు కలిగించాల్సిన భరోసాపై ఎమ్మెల్యేలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు.

బీఆర్ఎస్ పాలన హైదరాబాద్ నగరానికి స్వర్ణయుగం అన్న కేటీఆర్, మెట్రో రైలు, సీవరేజీ ప్రాజెక్టులు, ఐటీ వృద్ధి, ప్రపంచ స్థాయి ప్రాజెక్టులు నగర రూపురేఖల్ని మార్చి దేశానికే గర్వకారణంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అమలుచేసిన సమగ్రమైన ప్రణాళికలతో హైదరాబాద్ లో శాంతిభద్రతలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్న కేటీఆర్, ప్రస్తుత ప్రభుత్వానికి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని కాపాడాలన్న సోయి కూడా లేకపోవడం దురదృష్టకరం అన్నారు. నియోజక వర్గంలో ఏ కార్యక్రమానికి వెళ్లినా కాంగ్రెస్ పాలనలో ఎదుర్కొంటున్న దురావస్థ గురించే హైదరాబాదీలు చెబుతున్నారని ఎమ్మెల్యేలు కేటీఆర్ కు వివరించారు.

ప్రధానంగా బస్తీ వాసులు సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ కూడా హైదరాబాద్ లో అమలుకావడం లేదన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఏడాది కాలంగా హైదరాబాద్ లోని పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలో హైదరాబాద్ రూపురేఖల్ని సమూలంగా మార్చిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాద్ వాసుల విలువైన సమయాన్ని ఆదా చేసే విధంగా వందేళ్ళ ముందు చూపుతో పెద్ద ఎత్తున ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టామని, కరోనా సమయంలో కూడా యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తిచేసి ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లను హైదరాబాదులో వాసులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కొత్త రహదారుల నిర్మాణం, లింక్ రోడ్ల నిర్మాణంతో రద్దీ సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందుల్ని తీర్చి హైదరాబాద్ వాసుల అభిమానాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం సంపాదించుకుందని గుర్తు చేశారు.

అయితే ప్రస్తుత ప్రభుత్వానికి తాము నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా చేతకావడం లేదని విమర్శించారు. దెబ్బతిన్న రోడ్లను కనీసం రిపేర్ చేయకపోవడంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడడంతో పాటు ట్రాఫిక్ కష్టాలు నిత్యకృత్యమయ్యాని మండిపడ్డారు. చెత్త సమస్యను పరిష్కరించేందుకు హైదరాబాద్ లో ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆటోల ప్రయోగంతో విప్లవాత్మకమైన ఫలితాలను సాధించగలిగామని కేటీఆర్ చెప్పారు. కానీ నేడు హైదరాబాద్ లోని ఏ కాలనీ కి వెళ్లి చూసిన ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి కనిపిస్తుందన్నారు. ఫలితంగా ఈగలు, దోమల సమస్య పెరిగి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ ఎస్ హయంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కూడా రేవంత్ సర్కార్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని, అనేకచోట్ల కబ్జాలకు గురయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూళ్లలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, జనవరి 21:(నేటినిజం ప్రతినిధి): జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వార్షికోత్సవాలు భాగంగా మంగళవారం వేములవాడ టౌన్ పోలీస్ శ్రీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో ట్రాఫిక్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటినుండే కలిగి ఉండాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. . ఈ కార్యక్రమంను తమ స్కూల్లో స్కూల్స్ నందు నిర్వహించడం పట్ల పాఠశాలల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పాఠశాలల ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ఉపాధి జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, జనవరి 21: పేదల ఉపాధి జోలికొస్తే తెగించి కొట్లాడతామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్దకు రాంగోపాల్ పేట, బేగంపేట, మోండా మార్కెట్ డివిజన్ పరిధిలోని ఫుట్ పాత్ వ్యాపారులు, హాకర్స్ పెద్ద సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యేను కలిసి తమగోడు విన్నవించుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు వాటిని ట్రాఫిక్ పోలీసులు తొలగిస్తున్నారు. ఇప్పుడు తాము ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలు రోడ్డున పడతాయని విలపించారు.

10 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ఏ రోజు కూడా తమను ఇబ్బందులకు గురి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తుందని బాధితులు ఆవేదనను వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తమకు ఈ కష్టాలు మొదలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. తమ ప్రభుత్వం ఎప్పుడైనా పేదలకు అండగా ఉన్నదని, ఏ రోజు కూడా ఫుట్ పాత్ వ్యాపారులు, హాకర్స్ ను ఇబ్బందులకు గురిచేయలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నెల 23 వ తేదీన ఉ ఊఓఅ, ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ తదితర శాఖలకు చెందిన అధికారుల తో కలిసి మినిస్టర్ రోడ్, జవహర్ జనతా, మోండా మార్కెట్ డివిజన్ లలో పర్యటించి సమస్య పరిష్కారా నికి చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చారు. జీవనాధారం పై దెబ్బ కొడతామంటే మాత్రం ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్ పేట, మోండా డివిజన్‌ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్మై లాబ్ యాదవ్, శ్రీహరి, నాగులు, రాములు, ఆరీఫ్, పలువురు ఫుట్ పాత్ వ్యాపారులు, పాల్గొన్నారు.

అదంతా తప్పుడు ప్రచారమే .. అస్సలు నమ్మొద్దు : ఏపీ మంత్రి గొట్టిపాటి

అమరావతి, జనవరి 21: కూటమి ప్రభుత్వంపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రజలను కోరారు. రాష్ట్రంలో రైతులకు స్మార్ట్ బిగించడం లేదని మరోసారి స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న రెండువందల ఉచిత విద్యుత్ యూనిట్లను తగ్గిస్తున్నామని ప్రచారం చేయడంలో నిజం లేదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పారిశ్రామిక నూతన విధానాలతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకు వైసీపీ హయాంలో తరలివెళ్లిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టడానికి ఆసక్తిని కనబరుస్తున్నారని వెల్లడించారు.

రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు గాను కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల పీఆర్సీ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కరించేందుకు అనుకూలంగా ఉన్నారని తెలిపారు.

మంత్రి సీతక్క ఆవిష్కరించిన శిలాఫలకం ధ్వంసం

ములుగు, జనవర

నిరసనలు, నిలదీతల నడుమ గ్రామసభలు.. జీహెచ్ఎంసీలో ప్రారంభంకాని వార్డు సభలు

హైదరాబాద్, జనవరి 21:నిరసనలు, నిలదీతల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్రం ప్రభుత్వం ఈ నెల 24 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా నాలుగు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించడంతోపాటు లబ్ధిదారులను ఎంపిక చేయనుంది. అయితే జీహెచ్ఎంసీలో మాత్రం ఈ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభల నందడి నెలకొన్నా.. హైదరాబాద్ వార్డుల్లో మాత్రం కానరావడంలేదు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల్లో లబ్ధిదారులను గుర్తించేదుకు జీహెచ్ఎంసీ పరిధిలో అధికారులు సర్వే చేపట్టారు. అయితే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై సర్వే ఇంకా ముగియక పోవడంతోనే వార్డు సభలు ప్రారంభం కాకపోవడానికి కారణంగా తెలుస్తున్నది. దీంతో గ్రేటర్‌లో జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీపై సందిగ్ధత నెలకొన్నది. కాగా, ఈ నెలాఖరు నాటికి సర్వే పూర్తి చేసి ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలు నిర్వహించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై చేయి చేసుకున్న ఎంపి ఈటల

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మేడ్చల్ జిల్లా పోచారంలోని ఏకశిలనగర్ లో రియల్ ఎస్టేట్ బ్రోకర్లపై బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై ఈటల చేయి చేసుకున్నారు. పేదల భూములు కబ్జా చేయడంతో బ్రోకర్ పై దాడి చేశారు. బాధితులు, స్థానికులు కూడా బ్రోకర్ ను చితకబాదారు. ఏకశిలనగర్‌లో రియల్ వ్యాపారులు తమ భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నారని బాధితులు ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈటల రాజేందర్ ఏకశిలనగర్ వెళ్లి రియల్టర్లను మందలించారు. ఆగ్రహంతో రియటర్లపై ఈటల చేయి చేసుకున్నారు. పేదల భూములు కబ్జా చేస్తే తాటా తీస్తానని హెచ్చరించారు. పేదల భూములను రియల్ వ్యాపారులు దౌర్జన్యంగా హస్తగతం చేసుకుంటున్నారని, ఇది నేరమని, రియల్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 1985లో నారపల్లి, కొర్రెముల ప్రాంతాలలో పేదల కష్టపడి భూములు కొనుగులు చేశారని, ఆ భూములను రియల్ వ్యాపారులు కబ్జా చేశారని దుయ్యబట్టారు. పేదలకు బిజెపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదల భూములను కాపాడటం తన బాధ్యత అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ భూములపై దొంగ పత్రాలు సృష్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న జిల్లాలు ఏర్పాటు చేస్తే పాలన సులభం అవుతుందని అనుకున్నామని, కలెక్టర్లు, పోలీసులు పేదల సమస్యలు పట్టించుకోకుండా రియల్ వ్యాపారులకు సహాయసహకాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని ఈటల రాజేందర్ మండిపడ్డారు.

నిజాంపేటలో 'ప్రారంభోత్సవం' వివాదాస్పదం

-సరైన సమాచారమివ్వలేదన్న ఎమ్మెల్యే వివేకానంద్
-బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి యత్నం
-ఇరువర్గాలను శాంతింపజేసిన పోలీసులు
-పోలీసులు దురుసుగా ప్రవర్తించారన్న బీఆర్ఎస్ శ్రేణులు

హైదరాబాద్, జనవరి 21:నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో రూ.8.69 కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం వివాదాస్పదంగా మారింది. 'నాకు సరైన సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారు'? అంటూ స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిని సైతం నిలదీశారు. గతంలో మనం ఏ పార్టీలో ఉన్నా, కలిసి పనిచేసే వాళ్లమని, మరి ఇప్పుడెందుకు సరైన సమాచారం ఇవ్వకుండా హడావుడిగా ప్రారంభోత్సవాలు ఎందుకు పెట్టుకోవాల్సి వచ్చిందని నిలదీశారు.

అయితే, మరోసారి ఇలా జరుగకుండా చూసుకుందామని చీఫ్ విప్ చెప్పడంతో సమస్య సద్దుమని గింది. అయితే, ప్రగతినగర్ కమాన్ వద్ద సీసీ రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి తోసివేశారని, కొందరు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల చొక్కాలను సైతం చించివేశారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేక్కడిని న్యాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఒకనీతి తమకో నీతా అంటూ పోలీసులను ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి-ఎమ్మెల్యే వివేకానంద్

బీఆర్ఎస్ పాలనలోనే నిజాంపేట్ కార్పొరేషన్‌ను కోట్లాది రూపాయల నిధులతో మోడ్రన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు రూ.8.69 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు, బీటీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు చోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ,కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత ప్రణయ ధనరాజ్ యాదవ్, ఆగంరాజు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించేది బిజెపి మాత్రమే

-బిజెపి ఎస్సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్



హైద్రాబాద్ జనవరి 21.(ఎక్స్ ప్రెస్ న్యూస్)డాక్టర్బి ఆర్ అంబేద్కర్ను.. రాజ్యాంగ ని గౌరవించేది బిజెపి మాత్రమే ననిబిజెపి ఎస్సి మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంవిధన్ గౌరవ అభియాన్ కార్యక్రమ గోల్గొండ జిల్లా కార్యశాల జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై భవిష్యత్ కార్యక్రమాలను వివరించారు.ఈ నెల 21 నుండి 23 వరకు దళిత బస్తీలలో డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఆలోచనను బిజెపి గౌరవిస్తున్న తీరు.. అదే విధంగా రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలి.జనవరి 24.25 తేదీలలో హాస్టల్ సందర్శించాలి.26 న ప్రతి పోలింగ్ భూత్ లో జెండా ఎగురవేయాలి.. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయిన్చాలి.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పండు యాదవ్..కార్పొరేట్ డాక్టర్ సురేఖ.. ప్రధాన కార్యదర్శి సింగ్ .పార్లమెంట్ కన్వీనర్ పాల్గొన్నారు

కేటీఆర్ ఫొటో చూస్తేనే.. మంత్రి వెంకటరెడ్డికి వెన్నులో వణుకుపుడుతున్నది : జగదీష్ రెడ్డి

నూర్యాపేట, జనవరి 21: నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫొటో చూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి బయమవుతున్నదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు.

మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు.

వెంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మంత్రి స్వయంగా ఫోన్ చేసి మాపై కార్యకర్తలను ఉసిగొల్పుతున్నాడు. మున్సిపాలిటీ లో కాంగ్రెస్ నాయకులకు ఏం పని అని ప్రశ్నించారు. చిల్లర దాదులు మమ్మల్ని ఆపలేవన్నారు.

కాంగ్రెస్ పాపాల పుట్ట పలుగుతుంది. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ హఠావో తెలంగాణా బచావో నినాదం మొదలైంది. గుర్తుపెట్టుకోండి ..ఇప్పటికైనా మారకపోతే కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడుతుంది. రెండు సార్లు ప్రజల దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాల పై ప్రజల తిరుగుబడటం ఖాయమన్నారు.

తెలంగాణలో ఆర్టీసీ ప్రయివేటీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నం.. పువ్వాడ అజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 21: రాష్ట్రంలో ఆర్టీసీ ప్రయివేటీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం రహస్య ఎజెండాతో ముందుకు వెళ్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రయివేటీకరణ యత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

ఇప్పటికే వరంగల్ డిపోను జేబీఎం అనే సంస్థకు అప్పజెప్పిందని, నూర్యాపేట, నల్లగొండ, హైదరాబాద్‌లోని పలు డిపోలను కూడా ప్రయివేటీకరించేందుకు ప్రభుత్వం నన్నాహాలు ప్రారంభించిందని పువ్వాడ అజయ్ పేర్కొన్నారు. ప్రజా రవాణా నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తుందని, ఆర్టీసీని పరిరక్షించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎంతవరకైనా పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రయివేటీకరణ నిర్ణయం ఆర్టీసీ ఉద్యోగులకు పెద్ద గొడ్డలిపెట్టు లాంటి సమస్య. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కార్మికుల పక్షాన గట్టిగా నిలబడి కొట్లాడుతాం అని పువ్వాడ అజయ్ తేల్చిచెప్పారు.

డీజీల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వెహికిల్స్ ముసుగులో ఆర్టీసీని ప్రయివేటీకరించే అజెండాతో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందనేది బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్రం ద్వారా ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ఫేమ్ 1, 2 అనే స్కీమ్‌ల ద్వారా రాష్ట్రంలో ఈ బస్సులకు సంబంధించి కోటి రూపాయలు సబ్సిడీ పొంది ఆర్టీసీ ఆధ్వర్యంలో 40 బస్సులు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు నడిపాం.ఏ డిపోను కూడా ప్రయివేటు కంట్రోల్‌కు ఇవ్వలేదు అని పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.

మేజర్‌గా సిటీలోనే కాలుష్య నియంత్రణ కోసం, నగరం ఇమేజ్ దృష్ట్యా ఇక్కడే ఎలక్ట్రిక్ బస్సులను నడిపాం. ఆర్టీసీకి ఓనర్‌షిప్ ఉండే విధంగా సొంతంగా 650 డీజీల్ బస్సులు కొన్నాం. ఒక వైపు సంస్థను బలోపేతం చేసుకుంటూనే.. కార్గో పార్శిల్ సర్వీసులు లాంటివి పెట్టి నష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నం చేశాం. ప్రభుత్వం మారింది.. కాంగ్రెస్ పార్టీ చేసిన 420 హామీల్లో ఆర్టీసీకి సంబంధించిన అనేక హామీలు ఉన్నాయి. విలీన ప్రక్రియకు సంబంధించిన బిల్లు అసెంబ్లీలో పాస్ చేయడం జరిగింది. విలీన ప్రక్రియ కూడా పూర్తి చేశాం. ప్రభుత్వం ఏర్పడి వన్ ఇయర్ అయిపోయింది. విలీన ప్రక్రియను తాత్సారం చేస్తున్నారు. ఆర్టీసీలో 3035 ఉద్యోగాల పేరుతో అనేక ప్రకటనలు ఇచ్చినప్పటికీ అటకెక్కించారు. ఆర్టీసీ డిపోలను ప్రయివేటీకరణ చేసేందుకు కుట్ర చేస్తున్నారు. వరంగల్ డిపో ద్వారా స్టార్ట్ చేశారు. జేబీఎం అనే సంస్థకు 500 ఎలక్ట్రిక్ బస్సులు ఇచ్చి.. హైదరాబాద్ డిపోలతో పాటు, నల్లగొండ, నూర్యాపేట, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్ డిపోను పూర్తిగా వాళ్లకు ధారాదత్తం చేసి.. ఎలక్ట్రిక్ బస్సుల ముసుగులో ప్రయివేటీకరణ చేసే ప్రయత్నం చేస్తున్నారని పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు.

గంగమ్మ తల్లి ఆశీస్సుల కంటే నాకు ఏదీ గొప్ప కాదు : గౌతమ్ అదానీ

న్యూఢిల్లీ, జనవరి 21: గంగమ్మ తల్లి ఆశీస్సుల కంటే తనకు ఏదీ గొప్ప కాదని అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. కుటుంబంతో కలిసి మంగళవారం మహా కుంభమేళా కు వెళ్లిన ఆయన.. అక్కడ ప్రార్థనలు, ఆరతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మహా కుంభమేళాలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, అందుకు తాను ప్రధాని నరేంద్రమోదీకి , యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ కు దేశ ప్రజల తరపున కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు.

అంతకుముందు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోగానే ఆయన ఇస్కాన్ టెంపుల్ వారితో కలిసి మహా కుంభమేళాలోని ఇస్కాన్ క్యాంపులో మహా ప్రసాదం తయారీలో పాల్గొన్నారు. ఇస్కాన్ టెంపుల్ వారు కుంభమేళా కొనసాగినన్ని రోజులు భక్తులకు ఉచితంగా భోజనం అందించనున్నారు. మహా కుంభమేళాలో ఇస్కాన్, అదానీ గ్రూప్ సంయుక్తంగా భక్తులకు ఉచిత భోజనం పెట్టాలని ఈ నెల 9ననే నిర్ణయించారు. మహా కుంభమేళా ముగిసేసరికి దాదాపు 50 లక్షల మందికి ఈ జాయింట్ క్యాంపు ద్వారా భోజనం పెట్టనున్నారు.

అంబర్‌పేటలోని పార్కులను అన్ని విధాలుగా అభివృద్ధి చేశాం: ఎమ్మెల్యే వెంకటేశ్

హైదరాబాద్, జనవరి 21:అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులనుఅందంగా తీర్చిదిదినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ లోని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ పార్కులో రూ.6 లక్షలతో చేపట్టనున్న మంమ్మతు, సుందరీకరణ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీ పార్కు, నల్లకుంటలోని మోతి నాగేశ్వర్‌రావు పార్కు, నరేంద్ర పార్కు, గోల్నాకలోని తులసీనగర్ కాలనీ పార్కు, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సోమసుందర్‌నగర్ పార్కు, వైభవ్‌నగర్ పార్కులను అన్నింటిని సుందరీకరించినట్లు పేర్కొన్నారు. వీటి అభివృద్ధికి కొన్ని కోట్లు వెచ్చించామన్నారు.

అలాగే సీపీఎల్ రోడ్డును కూడా సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఫీవర్ హాస్పిటల్ బ్రిడ్జి వద్ద రెండు వైపుల కూడా అందంగా తయారు చేశామన్నారు. పార్కులనే కాకుండా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేసినట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో సీతా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణరాజు, ప్రధాన కార్యదర్శి పడాల వెంకట్రావు, కోశాధికారి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్‌రావు, ప్రతినిధులు సత్యం, నాగేశ్వర్‌రావు, పార్థసారిథి, సాంబమూర్తి, సంగీత, ఉషా, శైలజ, మోనరిలేకర్, జ్యోతిరెడ్డి, జ్యోతిర్లతల తో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు వి.రవీందర్‌రావు, అరుణ్‌కుమార్‌రెడ్డి, శ్రీరాములుముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, పి.గెల్వయ్య, టి.రమేష్, మిర్యాల రవీందర్, మిర్యాల శ్రీనివాస్, ఉప్పు సుధాకర్, గోవిందు అర్జున్, శ్రీహరి, ఎన్.వెంకటరమణరాజు, బంగారు శ్రీను, బొట్టు శ్రీను, నవీన్ యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు పరిష్కారం - ప్రధాన లక్ష్యం.

-కలెక్టర్ క్రాంతి వల్లూరు. -ప్రజావాణి కి 56దరఖాస్తులు.
-ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి.
-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం.
-ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.

సంగారెడ్డి జనవరి 21(నేటి నిజం ప్రతినిది) జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ×56× మంది తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి తో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభిం చనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు.గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహాలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన చీఫ్ రంగనాథ్

హైదరాబాద్, జనవరి 21:హైదరాబాద్‌లోని బుద్ధ భవన్ పక్కన హైడ్రా పోలీస్ స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేడు పరిశీలించారు. బుద్ధ భవన్‌లో హైడ్రా కార్యాలయం ఉంది. ఈ పక్కనే హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలో బుద్ధ భవన్ పక్కనే ఉన్న భవనంలో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.పోలీస్ స్టేషన్ కేటాయించిన భవనాన్ని పరిశీలించిన అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ తరహాలోనే లోపల గదులు, క్యాబిన్ల నిర్మాణాలు ఉండాలని సూచనలు చేశారు.

ఆహ్వానం
శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్ & సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)
కరీంనగర్.
డా. గంధ్ర లక్ష్మణరావు రచన "రామాయణ కల్పవృక్షం - లోకానుశీలనం"
డా. మందలోజు నర్సింహస్వామి రచన "డా. వెల్చాల కొండలరావు జీవితం - వాఙ్మయ సేవ"
Dr. Palakurthy Dinakar's English Translation
Fragrance of Life
Contemporary Telugu Poetry of Prof. Kaluvakunta Ramakrishna
పుస్తకావిష్కరణ మహోత్సవం
తేది : 23.01.2025 గురువారం ఉ॥ 10.30 గంటలకు
వేదిక : సెమినార్ హాల్, శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కరీంనగర్
సభాధ్యక్షులు :
అచార్య కలువకుంట రామకృష్ణ గారు
ప్రిన్సిపాల్ SRRGASC(A) KNR
ముఖ్య అతిథి & ఆవిష్కర్త :
మాన్యశ్రీ బండి సంజయ్ కుమార్ గారు
కేంద్ర హోంశాఖ సహాయామాత్యులు
గౌరవ అతిథి & ఆవిష్కర్త :
మాన్యశ్రీ చెన్నమనేని విద్యాసాగర్ రావు గారు
పూర్వ గవర్నర్ మహారాష్ట్ర
విశిష్ట అతిథి :
డా. వెల్చాల కొండల్ రావు గారు, పూర్వ సంచాలకులు, తెలుగు అకాడమీ
ఆత్మీయ అతిథులు :
శ్రీ గిరిజా మనోహర్‌బాబు గారు, ప్రముఖ సాహితీవేత్త
డా. తత్వాది ప్రమోద్‌కుమార్ గారు, అసోసియేట్ ప్రొఫెసర్
శ్రీ గాజుల రవీందర్ గారు, అధ్యక్షులు, జాతీయ సాహిత్య పరిషత్
డా. కె. సురేందర్ రెడ్డి గారు, IGCGTA రాష్ట్ర అధ్యక్షుడు
డా. యం. శ్రీనివాస్ రెడ్డి గారు, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి
సభా సమన్వయం :
డా. బూర్ల చంద్రశేఖర్ గారు, తెలుగు శాఖ అధ్యక్షులు
నిర్వహణ : తెలుగు విభాగం

ఉత్తరాది భక్తుల కోసం ప్రయాగ్ రాజ్ లో శ్రీవారి నమూనా ఆలయం

-అయోధ్యలో స్నపన తిరుమంజనానికి విశేష స్పందన

-ప్రయాగ్ రాజ్ లో టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు

తిరుమల జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఉత్తరాది భక్తుల కోసం ప్రయాగ్ రాజ్ లో మహా కుంభ మేళా సందర్భంగా శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేసినట్లు టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలియజేశారు. ప్రయాగ్ రాజ్ లోని శ్రీవారి నమూనా ఆలయాన్ని టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు దంపతులు సోమవారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఆయనకు హెచ్ డిపిపి సెక్రెటరీ శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఇఒ గుణ భూషణ్ రెడ్డి, స్వాగతం పలికారు. దర్శనానం తరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో శ్రీవారి ఆల య ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చతుర్వేద హవనంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది సంక్రాం తి నుండి శివరాత్రి వరకు 45 రోజుల పాటు జరుగుతున్న ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభ మేళాలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నా రు. 250 మంది టిటిడి సిబ్బంది డిప్యూటేషన్ పై శ్రీవారి నమూనా ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తరాదిలో ధర్మ ప్రచారం కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులకు అభిన ందనలు తెలిపారు. ఉత్తరాది భక్తులం దరూ శ్రీవారిని నమూనా ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

అయోధ్య శ్రీరాముడికి టిటిడి తరఫున తొలిసారిగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని, ఈ సందర్భంగా సరయూ నదీ తీరంలో స్వామివారికి వైభవంగా నిర్వహించిన స్నపన తిరుమంజనం కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారని తెలియజేశారు.

స్వర్ణయుగమును తలపిస్తున్న కాంగ్రెస్ పాలన: పరికపల్లి

ఖమ్మం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి) :రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన స్వర్ణ యుగమును తలపిస్తుం దని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధిగమిస్తూ ప్రజా పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26నుండి నాలుగు పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించిందని ఆయన తెలిపారు. ఈనెల 26నుండి ప్రభుత్వం అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు దరఖాస్తులు ఈ నాలుగు పథకాలకు అర్హులు సంబంధిత అధికారులు తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన జిల్లా ప్రజలకు సూచించారు.

ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలి

-గ్రూప్ - I, II, III, IV ఉద్యోగుల సంఖ్య పెంచాలి

జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఆర్ కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర ప్రభుత్వ ఉ ద్యోగుల పదవి విరమణ వయస్సును 61 సంవత్సరాలు, 63 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తూనట్లు తెలుస్తుంది.

ఈ ప్రతిపాదనకు వెంటనే ఉ పసంహరించుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యతెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ప్రెస్ క్లబ్ లో తెలంగాణ నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన వివిద నిరుద్యోగ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలపై తీవ్ర చర్చ జరిపారు. ఈ చర్చలలో నిరుద్యోగా సంఘర్షణ సమితి, నిరుద్యోగ యువజన సంఘం, నిరుద్యోగ పోరాట కమిటీ, బి.సి యువజన సంఘం, వివిద యువజన సంఘాలు పాల్గొన్నారు. భవిష్యత్ ఆందోళన కార్యక్రమాన్ని చర్చించారు. ఈ సమావేశానికి అర.కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. రిటిర్మెంట్ వయసు పెంచాలని ఏ ఉ ద్యోగ సంఘం కోరడం లేదు. ఏ ఉ ద్యోగి కోరలేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కోరలేదు. ఏకపక్షంగా ప్రభుత్వం ఇలా నిర్ణయం తీసుకోవడం సరైన పద్ధతి కాదు అన్నారు. వయోపరిమితి పెంచారాదని ఉద్యోగులు కోరుతున్నారు. హాయిగా రిటైర్ అయ్యి ప్రశాంత జీవితం గడపాలని ఉద్యోగులు కోరుతుంటే ప్రభుత్వం ఎలా ఏక పక్షంగా పెంచడం తగదన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగం లేక 16 లక్షల మంది నిరుద్యోగులు రోడ్ల మీద తిరుగుతూ తమ శక్తియుక్తులు వృధా చేసుకుంటున్నారు. ఇంకా విరమణ వయసు పెంచితే నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుంది అన్నారు.గతంలో 58 యుంటే 61కి పెంచారు. అదే పెద్ద తప్పు చేశారు. ఇప్పుడు పెంచి నిరుద్యోగుల పోట్టరాదన్నారు. ఈ సమావేశం లో అంజి, వేముల రామకృష్ణ, మోదిరామ్దాస్ ,సుగుణ చెరుకుల,అరవింద్,నందగోపాల్, జయంతి ,బాలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్.

-సాగకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా.

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు.

-గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు...

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి జనవరి 21(నేటి నిజం ప్రతినిది): తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది మండలం, చెరియాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు , పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వేచేసాము .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా క్రింద 12 వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ వ్యవసాయ భూముల వివరాలు జాబితా గ్రామసభలు తొలియజోయడం జరుగుతుందనితెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఉపాధి హామీ పథకంలో 23 -2024 సంవత్సరంలో 20 రోజులు పనిచేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంపిక చేయనునట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇందిరమ్మ ఇండ్లు ఆహారభద్రతా కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. గ్రామసభలో లో దరఖాస్తు చేసుకొని వారు మున్సిపల్ కేంద్రాలు ,మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రారంభమైనప్పటినుండి ఈ కేంద్రాలు నడుస్తూనే వున్నాయనితెలిపారు . ప్రజాపాలన కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయని అన్నారు . ఎటువంటి అపోహలు పడకుండా ప్రజలు గ్రామసభలు,వార్డు సభలు ,ప్రజాపాలన కేంద్రాలను వినియోగించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం గత 15 రోజులుగా అధికారులు బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామసభల ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు జేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ క్రాంతి వల్లూరు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాము అధికారంలోకి వస్తే కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య

- బిజెపి తాజాగా మంగళవారం మరొక మేనిఫెస్టోను విడుదల

న్యూఢిల్లీ జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఎన్నికల్లో విజయం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్ పార్టీలు వోటర్లను ఆకర్షించేందుకు హామీలను గుప్పిస్తున్నాయి. ఇప్పటికు మేనిఫెస్టోను ప్రకటించిన బిజెపి తాజాగా మంగళవారం మరొక మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య సౌకర్యం కల్పిస్తామని బిజెపి వాగ్దానం చేసింది. పాలిటెక్నిక్‌కర ఐటిఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సి) విద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైపెండ్ పథకం కింద ప్రతి నెల రూ. 1000 వంతున ఉపకార వేతనాలు అందజేస్తామని పార్టీ హామీ ఇచ్చింది.యుపిఎస్‌సి, రాష్ట్ర సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేస్తామని పార్టీ ప్రకటించింది. ఒక ఆటో ట్యాక్సీ డ్రైవర్ సంక్షేమ మండలిని ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించిన బిజెపి డ్రైవర్లకు రూ. 10 లక్షల జీవిత బీమా, రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. అదే విధంగా ఇళ్లలో పని చేసే కార్మికుల కోసం సంక్షేమ మండలి ఏర్పాటుకు, అవే బీమా సౌకర్యాల కల్పనకు పార్టీ వాగ్దానం చేసింది. కేంద్ర మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత అనురాగ్ ఠాకూర్ ఈ మేరకు బిజెపి సంకల్ప్ పత్ర పార్ట్ 2ను విడుదల చేశారు. ఆవ్ హయాంలో చోటు చేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని అనురాగ్ ఠాకూర్ తెలియజేశారు.ఢిల్లీలో జల్ జీవన్ మిషన్ అమలులో విఫలమైనందుకు ఆప్ ప్రభుత్వాన్ని అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. సంకల్ప్ పత్ర పార్ట్ 1ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఇటీవలే విడుదల చేశారు. గర్భిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థిక సాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్‌పిజి సిలిండర్లను రూ. 500 ధరకే అందజేయడం వంటివి బిజెపి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి. మరొక వైపు బిజెపి మేనిఫెస్టోపై ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బిజెపి అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికీ ఉచిత విద్య అభిస్తోందని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కేజ్రీవాల్ కోరారు.

స్టాఫ్టువేర్ ఇంజనీర్ డ్రగ్స్ వ్యాపారం.

-ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన నిందితుడు.

-120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ కిస్టల్స్ స్వాధీనం.

-వాహనంలో తరలిస్తు ఉండగా పట్టివేత.

- పట్టుబ డిన డ్రగ్ విలువ రూ. 21. లక్షలు.

సంగారెడ్డి జనవరి 21(నేటి నిజం ప్రతినిది)రూ. లక్షలకు లక్షల జీతాలు. సంఘంలో స్టాఫ్టువేర్ ఇంజనీర్ అనే గౌరవం. వస్తున్న లక్షల జీతాలు, సంఘంలో లభించే గౌవరం కాదని, డ్రగ్స్ వ్యాపారం చేసి మరింతగా సంపాదించాలనే అలోసచలతో డ్రగ్స్ అమ్మకాలు చేపడుగతూ తోటి సాఫ్టేర్ ఉద్యోగులకు డ్రగ్స్‌ను సరపరా చేయడానికి పూణే నుంచి హైదరా బాద్‌కు వాహనంలో ఎండిఎంఎ కిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకవస్తున్న సాఫ్టేర్ ఇంజనీర్ సోమవారం సంగారెడ్డి, డి టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులకు పట్టుబ డిన ఉద్యోగి ఉదంతమిది.

జమ్ముకాశ్మీర్‌కు చెందిన హర్జత్ సింగ్ (35) అనేవ్యక్తి హైదరాబాద్‌లో సాఫ్టేర్ ఇంజనీరు తొలుతగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాడు. సాఫ్టేర్ ఉ ద్యోగంలో వస్తున్న జీతామంతా డ్రగ్స్‌కే ఖర్చువుతుండడంతో తానే డ్రగ్స్ వ్యాపారీగామారి తోటి సాఫ్టేర్ ఉ ద్యోగులకు, ఇతరులకు డ్రగ్స్‌ను సరపరా చేసే స్థాయికి ఎదిగాడు.

డ్రగ్స్ కోసం మహారాష్ట్ర పూణే ప్రాంతానికి టాటా కారులో వెళ్లి అక్కడి నుంచి 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకొని హ?దరాబాద్‌కు వస్తున్న క్రమంలో సంగారెడ్డి డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు కలిసి సంగారెడ్డి మల్కాపూర్ ఫ్లైఓవర్ తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు.

వాహనంలో తనిఖీలు నిర్వహించగా వాహనంలో 120 మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్, వాహనం విలువ రూ. 21.06 లక్షలు ఉ ంటుందని అసిస్టేంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

డ్రగ్స్ పట్టుకున్న టీమ్‌లో సీఐ సి హెచ్. చంద్రశేఖర్, ఎస్సైలు బి. యాదయ్య,జి .హన్మంత్, పి. శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

డ్రగ్స్‌ను పట్టుకున్న డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటి కమిషనర్ హరికిషన్, అసిస్టేంట్ కమిషనర్ జి .శ్రీనివాసరెడ్డిలు అభినందించారు.

శాసనకర్తలకు ప్రత్యేక ప్రవర్తన నియమావళి ఉండాలి

- లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా

పాట్నా జనవరి 21 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : శాసనసభల గౌరవం పరిరక్షణ నిమిత్తం రాజకీయ పార్టీలు తమ శాసనకర్తలకు ఒక ప్రవర్తన నియమావళిని నిర్దేశించాలని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా మంగళవారం పిలుపు ఇచ్చారు. పాట్నాలో 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌లో ఓమ్ బిర్లా ప్రసంగిస్తూ, రెండు రోజుల సంప్రదింపుల అనంతరం చర్చకు ప్రధాన కేంద్రంగా శాసనసభలను చేయాలని సభాపతులు తీర్మానించారని తెలియజేశారు. 'శాసనసభల గౌరవం పరిరక్షణలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి. రాజకీయ పార్టీలు తమ శాసనకర్తల కోసం ప్రవర్తన నియమావళిని రూపొందించినపప్పుడే ఇది సాధ్యం అవుతుంది' అని బిర్లా స్పష్టం చేశారు. పలు శాసనసభలలో పదే పదే అంతరాయాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ వినియోగం ద్వారా శాసనసభల పని తీరులో మరింత సామర్థ్యాన్ని తీసుకురావలని కూడా సభాపతులు తీర్మానించినట్లు లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. 1947 నుంచి ఇప్పటి వరకు జరిగిన పార్లమెంటరీ చర్చలను రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో గుర్తించిన 22 భాషల్లో పార్లమెంట్ త్వరలో అందుబాటులోకి తీసుకురాగలదని బిర్లా ప్రకటించారు. శాసనసభలు కూడా 1947 నుంచి జరిగిన చర్చలను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో లభ్యమయ్యేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందు కోసం పార్లమెంటరీ సెక్రటేరియల్ నుంచి సాంకేతిక సహాయం అందజేయగలమని ఆయన హామీ ఇచ్చారు. అఖిల భారత సభాపతుల సమ్మేళనం ముగింపు సెషన్‌క బీహార్ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ శాసన మండలి చైర్మన్ అవధేశ్ నారాయణ్ సింగ్ ప్రభృతులు హాజరయ్యారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికే గ్రామ సభలు కలెక్టర్

-సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

-ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు

-జిల్లాలో ముమ్మరంగా మున్సిపాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ , కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్,జనవరి 21:మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం క్షేత్రస్థాయి గ్రామ సభలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, శివాయిపల్లి ,హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 162 గ్రామ పంచాయతీలు,ప్రజా పాలన గ్రామసభ, 21 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతి, మున్సిపల్ వార్డుల ల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభ లలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితా గ్రామస్థుల సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అబ్యంత రాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరకాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారిం చామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆవోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అట్టి వివరాలు రిజిస్టర్ లో నమోదు లు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర. ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరకాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతం లున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదువి పినిపించారు. ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత

మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు

హైదరాబాద్ జనవరి 21 (ఎమ్మ్ ప్రెస్ న్యూస్ 0;హైదరాబాద్‌లో ఐటి అధికారుల దూకుడు పెంచారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, మైత్రి మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థల్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. మైత్రి నవీన్, సిఇఒ చెర్రీ ఇళ్లు, ఆఫీసుల్లో తనిఖీలు చేపట్టారు. మైత్రి సంస్థ భాగస్వాముల ఇళ్లలోనూ సోదాలు చేపట్టారు. మైత్రి మూవీ మేకర్స్ పుష్ప-2 సినిమా నిర్మించారు. పుష్ప-2 సినిమా భారీ కలెక్షన్లు సాధించింది. జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లోని నిర్మాత దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సిత రెడ్డి ఇళ్లలోనూ ఐటి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఏకకాలంలో 55 బృందాలతో ఎనిమిది చోట్ల తనిఖీలు చేస్తున్నారు. వ్యాపార భాగస్వాముల ఇళ్లలోనూ సోదాలు చేస్తున్నారు. మ్యాంగో మీడియా సంస్థ భాగస్వాముల ఇళ్లలో తనిఖీలు చేశారు. మ్యాంగో సంస్థ సింగర్ సునీత భర్త రామకు సంబంధించింది.

గందరగోళం మధ్య కొనసాగుతున్న గ్రామ సభలు

-ఆరు గ్యారంటీలు, రేషన్ కార్డుల కోసం నిలదీతలు

హైదరాబాద్ జనవరి 21 (ఎమ్మ్ ప్రెస్ న్యూ స్);: ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది.

నూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు రాలేదని అధికారులను నిలదీశారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లిలో గ్రామసభలో ఆరు గ్యారెంటీలపై అధికారులను నిలదీశారు.రెండు లక్షల రుణ మాఫీ కాలేదు.. తులం బంగారం ఇవ్వలేదు.. రైతు భరోసాకు ఇంతవరకు జాడ లేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండలం వెంకటరెడ్డిపల్లి గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్ధిదారులు రెవెన్యూ అడిసషనల

తెలంగాణకు తొలి పెట్టుబడి.. దావోస్‌లో రేవంత్ బృందం బోణి..

దావోస్, జనవరి 21: దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ రెండో రోజున వివిధ సదస్సులు, సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పాలుపంచుకుంటుంది. దావోస్ వర్యటనలో తొలి ఒప్పందం తెలంగాణ రైజింగ్ కుదుర్చుకుంది. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది.

దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు లు మంగళవారం యూనిలీవర్ సీ ఈవో హీన్ షూమేకర్ తో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను సీఎంతో పాటు దావోస్ వెళ్లిన బృందం వివరించింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ప్రవేశ ద్వారంలా ఉంటుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులతో యువతకు ఉపాధి లభిస్తుందని, అలాగే సంస్థ కూడ వృద్ధి చెందుతుందని వివరించారు.

దీనితో తెలంగాణలో యూనిలీవర్ సంస్థ వ్యాపార అవకాశాల గురించి పూర్తిగా చర్చించిన అనంతరం పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత చెప్పింది. యూనిలీవర్ సంస్థ భారతదేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టినా, ఇప్పటివరకు తెలంగాణలో ఆ సంస్థ ఊసే లేదు. తొలిసారి రాష్ట్రంలో ఒకటి కాదు ఏకంగా రెండు యూనిట్స్ ఏర్పాటుకు యునిలీవర్ ఆమోదం తెలపడం విశేషం.

సీఎంతో భేటీ అనంతరం కామారెడ్డి జిల్లాలో యునిలీవర్ సంస్థ పామాయిల్ శుద్ధి యూనిట్ ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపింది. అలాగే బాటిల్ క్యాప్ లను ఉత్పత్తి చేయడానికి కూడా కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు యునిలీవర్ సీఈవో హీన్ షూమేకర్ అంగీకరించారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్న సీఈవో హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఐటీడబ్ల్యూసీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంఓ ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు బిజీబిజీ ..

సప్లయ్ చైన్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్ రంగాల్లో ప్రఖ్యాత కంపెనీ ఎజిలిటీ (ంణతిశ్రీతిబిఎ ఒనీణతిబబితిఇఒ) వైఎన్ చైర్మన్ తారెక్ సుల్తాన్ గారితో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు.

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను మంత్రి ఈ సమావేశంలో వివరించారు.

గ్రూప్-1 మెయిన్స్ తేదీలు ఖరారు.. వెల్లడించిన ఏపీపీఎస్సీ

హైదరాబాద్, జనవరి 21:అమరావతి : గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏపీపీఎస్సీ కీలక అప్డేట్ ఇచ్చింది. మెయిన్స్ పరీక్షలను ఈ ఏడాది మే 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. ఈ మేరకు అధికారికంగా తేదీలను విడుదల చేసింది. ఇక గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్‌లో నిర్వహిస్తామని, ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌ల్లో ఇవ్వాలని నిర్ణయించినట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి వెల్లడించారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 81 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతేడాది మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన విషయం విదితమే. మొత్తం 1,48,881 మంది ప్రిలిమ్స్‌కు దరఖాస్తు చేసుకోగా, 4,496 మంది మెయిన్స్‌కు అర్హత సాధించినట్లు ఏపీపీఎస్సీ అధికారులు తెలిపారు.

పరీక్షల తేదీలివే..

మే 3 - క్వాలిఫైయింగ్ ఎగ్జామ్(తెలుగు)

మే 4 - క్వాలిఫైయింగ్ ఎగ్జామ్(ఇంగ్లీష్)

మే 5 - పేపర్ 1(జనరల్ ఎస్సే)

మే 6 - పేపర్ 2(ఇండియా, ఏపీ చరిత్ర, సంస్కృతి, భూగోళశాస్త్రం)

మే 7 - పేపర్ 3(పాలిటీ)

మే 8 - పేపర్ 4(ఇండియా, ఏపీ ఎకానమి)

మే 9 - పేపర్ 5(సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇష్యూస్)

గుర్తింపులేని మల్టీలెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి

- అప్రమత్తతే ఆయుధం.. సైబర్ నేరాల బారినపడి మోసపోకుండా జిల్లాప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, జనవరి 21 (నేటినిజం ప్రతినిధి) :మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మల్టీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు)మళ్ళీ ప్రారంభమయ్యాయని అన్నారు. గొలుసుకట్టుగా అమాయకులను వలవేసి మోసం చేస్తున్నారని హెచ్చరిస్తున్నారు

. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు. మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేసుబుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలుప్పారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, జనవరి 21:డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించే దిశగా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు భారీ రిజర్వాయర్లను నిర్మించి, కాలనీలు, బస్తీలో ఫైప్‌లైన్ పనులను చేపట్టామన్నారు.

ఈ పనులతో దాదాపుగా తాగునీటి సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు.

నియోజకవర్గంలో చేపట్టిన పనులలో అక్కడక్కడ ఫైప్‌లైన్ పనులు, జంక్షన్‌ల అభివృద్ధి పనులు, డ్రైనేజీ ఫైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

అసంపూర్తి పనులతో కలుషిత తాగునీటి సరఫరా, లోప్రెషర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా ప్రాంతాలలో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు ఎవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆ సమస్యలను తన దృష్టికి తీసుకరావాలన్నారు.

ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో పనులను చేస్తున్నప్పుడు జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు తల్లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.

వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, కాలనీల వారిగా సమస్యలు గుర్తించి ముందస్తుగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

గ్రూప్-1 మెయిన్స్ 21 నుండి 24 వరకు గ్రామ సభలు-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 21:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం తేది 21 నుండి 24 వరకు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మధ్యాహ్నం 01:00 గంటలకు గ్రామసభలో పాల్గొనడానికి, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట గ్రామంలోని కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ సందర్శించడానికి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల మంత్రి, కరీంనగర్ ఇంచార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేస్తున్నారని తెలిపారు. కావున ఉమ్మడి జిల్లాలోని గౌరవ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అన్ని వర్గాల ప్రజలు, రైతు సోదరులు, మహిళా సోదరీమణులు, యువతి యువకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు.

నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 21:(నేటినిజం ప్రతినిధి): నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం వేములవాడ పట్టణంలోని 22 వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగ అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నామని తెలిపారు.. ఇప్పటికే అడ తల్లులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగిందని,200 వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు మంజూరు చేయడంజరుగుతుందన్నారు..ప్రజా పాలనలో మీరూ ఇచ్చిన దరఖాసులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు..గ్రామ, వార్డు సభల్లో నూతంగా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.. లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 26వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో లాగా నాలుగు గోడల మధ్య ఉండే ఎంపిక ప్రక్రియ కాదు ప్రజల మధ్య చర్చించి నిజమైన అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు..వేములవాడ పట్టణంలోని మురుగునీరు గుడి చెరువు, మూల వాగులో కలవకుండా 9 కోట్లతో ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు..ఈ నెల 26 నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డుల్లో పెరు లేని వారు ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలో తమ తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు..మన ప్రాంతంలో అదనంగా మరో 4696 ఇళ్లను మంజూరి చేయడం జరిగిందని పేర్కొన్నారు.రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు.

భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు.

జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు,కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, ఎమ్మార్వో మహేష్, పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు..

గణతంత్ర వేడుకల ముందు ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్..

న్యూఢిల్లీ, జనవరి 21: భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో ఈ రిహార్సల్స్ జరుగుతున్నాయి. వాయు సేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలిక్యాప్టర్‌లు, విమానాలతో ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది చేస్తున్న విన్యాసాలు అబ్బురపరుస్తున్నాయి. ప్రతి ఏడాది రిపబ్లిక్ డే వేడుకలకు ముందు ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

అదేవిధంగా ప్రతి ఏడాది ఒక విదేశీ అధినేతను భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించడం కూడా ఆనవాయితీగా కొనసాగుతున్నది. కరోనా సమయంలో రెండేళ్లు తప్ప ఈ ఆనవాయితీకి ఎప్పుడూ బ్రేక్ పడలేదు. ఈసారి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో చీఫ్ గెస్టుగా వస్తున్నారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు కర్తవ్యపథ్‌లో నిర్వహిస్తున్న ఫ్లయింగ్ పాస్ట్ రిహార్సల్స్‌కు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

జూనో జనరల్ ఇన్సూరెన్స్ తన 'టాకింగ్ జీబ్రా' ప్రచారముతో రోడ్డు భద్రతకు జీవం పోసింది

హైదరాబాద్, జనవరి 21:ఇదివరకు ఎడెల్విస్ జనరల్ ఇన్సూరెన్స్ అని పిలువబడిన జూనో జనరల్ ఇన్సూరెన్స్, కొత్త-తరం డిజిటల్ ఇన్సూరర్, ట్రాఫిక్ నియమాలను అనుసరించడము యొక్క ప్రాముఖ్యతను గురించి వాహనదారులు మరియు పాదచారులకు అవగాహన కలిగించటానికి, ఒక ఆకర్షణీయమైన మరియు మరపురాని విధానములో 'ది టాకింగ్ జీబ్రా' అనే ఒక ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

జనవరి 16 నుండి జనవరి 25 వరకు జరిగే ఈ కార్యక్రమము సురక్షితమైన రోడ్ల కొరకు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించుటకు జూనో జనరల్ ఇన్సూరెన్స్ యొక్క నిబద్ధతలో భాగము మరియు ఇది రోడ్డు రవాణా మరియు జనవరి నెలను రోడ్డు భద్రత నెలగా రహదారుల మంత్రిత్వశాఖ (ఎంఓఆర్‌టిహెచ్) ప్రకటనకు అనుగుణంగా ఉంటుంది. టాకింగ్ జీబ్రా ప్రచారము ద్వారా, రోడ్డు ప్రమాదాలను తగ్గించుట బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగ సంస్కృతిని పెంచుటపై జాతీయ దృష్టిని విస్తరించటం జూనో లక్ష్యము.

ది టాకింగ్ జీబ్రా ప్రచారము వినూత్నమైన ఏకైక కార్యక్రమము. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జీవము పోసుకున్న ఒక చమత్కారమైన పరస్పరం స్పందించే ఒక జీబ్రా ఉంటుంది. ప్రచారములో భాగంగా, జీబ్రా మాదిరిగా వేషము వేసుకున్న ఒక ప్రమోటర్ .. జీబ్రా క్రాసింగ్స్ యొక్క స్వరూపం,, రద్దీ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలతో ఇంటరాక్ట్ అవుతాడు. ఆరు ప్రధాన నగరాలు, ముంబై, గోవా, కోల్‌కత్తా, ఢిల్లీ, హైదరాబాదు, బెంగళూరులలో ఈ మస్కట్, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరు మాట్లాడాలని అనుకునే నిజమైన ఆందోళన ఉన్న ఒక శీర్షికగా చేయటానికి చమత్కారంగా హాస్యభరితంగా డ్రైవర్లు పాదచారులతో ఇంటరాక్ట్ అవుతారు. ది టాకింగ్ జీబ్రా, జీబ్రా క్రాసింగ్స్ ను గౌరవించడం, రెడ్ లైట్ వద్ద ఆగడం జైవాకింగ్ నివారించడం వంటి ఆవశ్యక ఆచరణలను ప్రోత్సహిస్తూ 'కీప్ యువర్ కూల్, ఫాలో ట్రాఫిక్ రూల్స్' అని ప్రతి ఒక్కరికి గుర్తుచేస్తుంది.

షనాయ్ ఘోష్, ఎండి ఉ సిఈఓ, జూనో జనరల్ ఇన్సూరెన్స్ ఇలా అన్నారు, "రోడ్డు భద్రత అనేది కీలకమైనది పంచుకునే బాధ్యత మరియు జూనో వద్ద మేము నిలిచిపోయే, సానుకూల మార్పును సృష్టించే కార్యక్రమాలను ప్రారంభించుటకు అంకితభావం కలిగి ఉన్నాము.

ప్రతి సంవత్సరం, భారతదేశములో అధిక సంఖ్యలో పాదచారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు, ఇవి తరచూ ట్రాఫిక్ నియమాలు జీబ్రా క్రాసింగ్స్ ను నిర్లక్ష్యం చేసే డ్రైవర్ల వలన సంభవిస్తూ ఉన్నాయి. కోల్‌కత్తా కూడా గత అయిదు సంవత్సరాలలో ప్రమా దాలలో సుమారు 15% పెరుగుదలను చూసింది, భారీ ట్రాఫిక్, ట్రాఫిక్ నిబంధనలకు కట్టుబడి ఉండకపోవడం సరిపోని జీబ్రా క్రాసింగ్స్ వంటి భద్రతా చర్యల అమలు మొదలైన కారణాల వలన పాదచారుల భద్రత ఒక ప్రధాన ఆందోళనగా నిలిచింది. టిఆర్ఐపి సెంటర్, ఐఐటి ఢిల్లీ ద్వారా అందించబడిన 'ఇండియా స్టేటస్ రిపోర్ట్ ఆన్ రోడ్ సేఫ్టీ 2024' రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడములో భారతదేశం చూపించే నెమ్మదైన పురోగతిని ప్రాధాన్యీకరిస్తుంది. ఇతర రంగాలలో పురోగతులు ఉన్నప్పటికీ, రోడ్డు ట్రాఫిక్ గాయాలు ప్రధాన ప్రజా ఆరోగ్య సమస్యగానే ఉంది చాలా రాష్ట్రాలు 2030నాటికి ట్రాఫిక్ మరణాల సంఖ్యను సగానికి తగ్గించాలనే యూఎన్ యొక్క లక్ష్యాన్ని నెరవేర్చలేకపోతున్నాయి. స్వీడెన్ వంటి రోడ్డు భద్రతా నాయకులతో భారతదేశాన్ని పోలిస్తే, 1990లో ఒక భారతీయుడు రోడ్డు ప్రమాదములో మరణించే అవకాశం 40% ఉండగా, 2021 నాటికి ఆ అంకె 600% కి పెరిగింది అని ఆ రిపోర్ట్ చూపింది.

రోడ్డు భద్రత నియమాలతో ప్రమాదాల నివారణ

-వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతి

రాజన్న సిరిసిల్ల, జనవరి 21:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో చెక్కపల్లి హై స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ తెలిపారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల కు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత అవగాహన ఇప్పటి నుండి కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని, రాంగ్ రూట్ లో వాహనం నడపటం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని సూచించారు. రహదారి ప్రమాదాలతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితి లో వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లి తండ్రులు కూడా చట్ట రీత్యా శిక్షార్హులు అవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల ఎంఈవో కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

ఏషియన్ పెయింట్స్ 'వేర్ ది హార్ట్ ఈజ్'లో సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ కలల ఇల్లు

హైదరాబాద్, జనవరి 21: బాలీవుడ్, సౌత్ ఇండియన్ ఫిల్మ్ స్టార్ రకుల్ ప్రీత్ సింగ్, ఆమె భర్త, నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో కలిసి ఇటీవల ఏషియన్ పెయింట్స్ 'వేర్ ది హార్ట్ ఈజ్' తాజా ఎపిసోడ్‌లో అందంగా డిజైన్ చేసిన తమ ఇంటిని ఆవిష్కరించారు. గోధుమ రంగు టోన్తో డిజైన్ చేసిన ఈ ప్రత్యేక టూర్‌లో రకుల్, జాకీ తమ ప్రేమ, శాంతి, వ్యక్తిగత శైలిని ప్రతిబింబించే విధంగా నిర్మించారు. ఈ సందర్భంగా వీరు తమ ఆలోచనలను పంచుకున్నారు. బయట ఎంత కఠినమైన రోజు గడిపినా.. ఇంటికి రాగానే కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేను. అది ఎంతో రిలీఫ్ గా ఉంటుంది. ముంబాయిలో ఒంటరిగా ఉండే దానిని. హైదరాబాద్‌లో మొదటి ఇంటిని తీసుకున్నప్పుడు ఒక రకమైన అనుభూతికి లోనయ్యాను.

రకుల్, జాకీ ఇద్దరూ తమ ఇంటి రూపకల్పన వారి వ్యక్తిత్వాలను ప్రతిబింబించేలా ఉంది. ఇది సంతోషకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. వీరిద్దరూ ఆరోగ్యంపై అధిక శ్రద్ధ పెడతారు. ఈ ప్రభావం ఇంటి ప్రతి మూలలోనూ కనిపిస్తుంది. ప్రతి గది ఒక కథను చెబుతుంది. మట్టి టోన్లు, అల్లికలతో ప్రకాశవంతమైన రంగులను మిళితం చేస్తుంది. గోడలు, మోనోక్రోమ్ థీమ్స్ ఎంతో అందంగా ఉంటాయి. పడకగది అత్యంత ప్రాధాన్యమైన స్థలం. ఇందులో చెక్క రంగులతో పాటు తేలికపాటి ప్రతిబింబాలు ఉన్నాయి. వీరు ఉండే గది పసుపు, ఆకుపచ్చ సోఫాలతో ఎంతో ఆత్మీయంగా ఉంటుంది.

లివింగ్ రూమ్ ప్రకాశవంతమైన పసుపు, ఆకుపచ్చ మంచాలతో ఎంతో చక్కగా ఉంటుంది. ఎంతో ఉల్లాసంగా, హాయిగా అనిపిస్తుంది. రకుల్ తనకు ఇష్టమైన 'కోసీ రూం'కి వెళుతుంది. ఈ గది ప్రధానంగా గోధుమ, బేజ్ రంగులతో ఉంది. ఈ గది సిల్వర్ కలర్తో ఎంతో అందంగా ఉంటుంది. ఈ గది ప్రశాంతంగానూ, ఆకర్షణీయంగానూ ఉంటుంది. ఈ గది కుటుంబంతో గడపడానికి అనుకూలంగా ఉంటుంది. రకుల్, జాకీల ఇల్లు ఒక ఇంటిని అందంగా ఎలా రూపుదిద్దవచ్చో తెలియజేస్తుంది.

క్యాట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 21:(నేటినిజం ప్రతినిధి): గత నెలలో నిర్వహించినటువంటి క్యాట్ పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు సెకండ్ లెవెల్ లో 87 మంది ఎంపికయ్యారు. 8 విద్యార్థులు క్యాష్ ప్రైస్, మెడల్స్, 39 విద్యార్థులు మెడల్స్, 40 విద్యార్థులు మెరిట్ సర్